Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4
సంచిక : 78

గురువారం
ఆగస్టు,31,2023

పేజీలు - 8 వెల - రూ 5 : 00

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు




Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## ఆదిత్య- ఎల్1 రిహార్సల్ సక్సెస్



బెంగళూరు, ఆగస్టు 30:
సూర్యుడి పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకునేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగిస్తున్న ఆదిత్య-ఎల్1 ప్రయోగానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మిషన్‌ను నిర్వహించేందుకు ఇస్రో సిద్ధమైంది. తాజాగా బుధవారం ఇస్రో చేపట్టిన ఈ ప్రయోగ లాంచ్ రిహార్సల్ విజయవంతం అయింది. దీంతో పాటు పీఎస్ఎల్వీ-సీ57 రాకెట్ అంతర్గత తనిఖీలు పూర్తయ్యాయి. ఈ మేరకు బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం వెల్లడించింది. వచ్చేనెల 2న ఉదయం11.50 గంటలకు ఈ ప్రయోగాన్ని నిర్వహించేందుకు ఇస్రో సమాయత్తమైంది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం దీనికి వేదిక కానున్నది. ఆదిత్య-ఎల్1 ఉపగ్రహాన్ని భూమి నుంచి 15 లక్షల కి.మీ దూరంలోని లాగ్రేంజ్ పాయింట్ వద్దనున్న సుదీర్ఘమైన కక్ష్యలో ప్రవేశపెడతారు.

# సెప్టెంబర్ 9నుంచి జి20 సదస్సు

## ఢిల్లీలో భారీగా కట్టుదిట్టమైన భద్రత - అతిథులు బసచేసే హోటళ్ల వద్ద ప్రత్యేక రక్షన

న్యూఢిల్లీ,ఆగస్ట్30:
జి-20 సదస్సు సందర్భంగా ఢిల్లీలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఇప్పటి నఉంచే తనిఖీలు ముమ్మరం చేస్తున్నారు. అపరిచితులను గుర్తించే పనిలో పడ్డారు. అలాగే సదస్సుకు విదేశీ ప్రముఖులు రానుండడంతో వారికి కేటాయించిన హోటళ్ల వద్ద కూడా భద్రత పెంచారు. విదేశీ అతిథుల రక్షణ బాధ్యతలను సెంట్రల్ పారామిలటరీ, ఎన్ఎస్‌జీ కమాండో, ఢిల్లీ పోలీస్ బృందాలు చూసుకొంటు న్నాయి. వీటిల్లో ఒక్కో బృందానికి ప్రత్యేక బాధ్యతలను అప్పగించారు. అలాగే అమెరికా అధ్యక్షుడు బైడన్ రానుండటంతో ఆ దేశానికి చెందిన సీక్రెట్ సర్వీస్ బృందాలు కూడా మూడు రోజుల ముందు నుంచే ఏర్పాట్లు చేయనున్నాయి. ఇప్పటికే హౌంశాఖ జీ-20 సదస్సు భద్రతపై పలు సమీక్షా సమావేశాలు నిర్వహించింది. అతిథుల రక్షణ బాధ్యతలను చూసుకోవడంపై సీఆర్‌పీఎఫ్‌లోని 1,000 మంది సిబ్బందికి ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.మరోవైపు రాజధాని ఢిల్లీ నగరం సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది.




సెప్టెంబర్ 9వ తేదీ నుంచి రెండు రోజులపాటు దేశరాజధాని ఢిల్లీలో జరగనున్న జీ 20 శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనే అతిథుల కోసం అధికారులు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే దేశరాజధాని ప్రాంతం పరిధిలోని దాదాపు 30 హోటళ్లను వీరి ఆతిథ్యం కోసం బుక్ చేశారు. ఢిల్లీలోని ఐటీసీ మౌర్యా, తాజ్ మాన్‌సింగ్, తాజ్ ప్యాలెస్, హౌటల్ ఒబెరారు, హౌటల్ లలిత్, ది లోధీ, మెరిడీయన్, హయత్ రీజెన్సీ, షంగ్రి లా, లీలా ప్యాలెస్, హౌటల్ అశోక, ఎరోస్ హౌటల్, ది సూర్యా, రాడిసన్, జేడబ్ల్యూ మారియట్, ది లీలా యాంబియన్స్ కన్వెన్షన్, ది ఇంపీరియల్ తదితర హౌటళు ఉన్నాయి. ఇక ఎన్‌సీఆర్ పరిధిలోని వివంత, ఐటీసీ గ్రాండ్, తాజ్ సిటీ సెంటర్ హయత్ రీజెన్సీ(గురుగ్రామ్) ది ఒబెరారు తదితర హౌటళ్లున్నాయి. ప్రభుత్వ అధికారుల సమాచారం ప్రకారం ఐటీసీ మౌర్యాలో అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ బస చేయనున్నారు. ఇక్కడ అన్ని అమెరికా సీక్రెట్ సర్వీస్ కమాండోల ఆధీనంలోకి వెళ్లనున్నాయి. ఈ హౌటల్ 14 వ అంతస్తులో బైడెన్ బస చేసే గది ఉంది. ప్రత్యేకంగా లిఫ్ట్ కూడా ఏర్పాటు చేస్తున్నారు. మొత్తం ఈ హౌటల్లో 400 గదులను అతిథుల కోసం బుక్ చేశారు. ఇక హౌటల్ షంగ్రి-లాలో బ్రిటన్ ప్రధాని రిషి సునాక్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ ఆతిథ్యం స్వీకరించనున్నారు.

## మెగా డిఎస్‌సి కాదు దగా డిఎస్‌సి

\- రేవంత్ రెడ్డి



హైదరాబాద్,ఆగస్ట్ 30:
మెగా డిఎస్‌సి ప్రకటించాలని అభ్యర్థులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి బుధవారం సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. ఇది మెగా డిఎస్‌సి కాదు ఎన్నికల కోసం ప్రకటించిన దగా డిఎస్‌సి అని సెటైర్ వేశారు. విద్యాశాఖ గణాంకాల ప్రకారం 21 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ముఖ్యమంత్రి మాటల ప్రకారం 13 వేల పోస్టుల ఖాళీగా ఉన్నాయని, నోటిఫికేషన్‌లు ఇచ్చేది మాత్రం 5 వేల పోస్టులకేనా అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.



## రాఖీ పండుగ వేళ.. కిటకిటలాడిన బస్టాండ్లు

హైదరాబాద్, ఆగస్టు 30:
రాఖీ పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులతో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. హైదరాబాద్‌లోని జేబీఎస్, ఎంజీబీఎస్ బస్‌స్టేషన్లు, ఉప్పల్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, తార్నాక బస్‌స్టేషన్లలో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. మరోపక్క సికింద్రాబాద్, కాచిగూడ, నాంపల్లి రైల్వే స్టేషన్, మెట్రో స్టేషన్లకు కూడా ప్రయాణికుల తాకిడి పెరిగింది. మధ్యాహ్నం 3 గంటల నుండే నగర రహదారులన్నీ రద్దీగా మారాయి.

# నేడు,రేపు ముంబైలో 'ఇండియా' భేటీ

ముంబై,ఆగస్ట్ 30:
ప్రతిపక్షాల ఐక్యకూటమి ఇండియా రెండు రోజుల కీలక సదస్సు గురు, శుక్రవారాలలో ముంబైలో జరుగుతుంది. లోక్‌సభ ఎన్నికల దశలో బిజెపికి ఉమ్మడిగా ప్రత్యామ్నాయ పోటీ వేదికగా మారేందుకు కూటమి ఏర్పడింది. ప్రత్యేకించి సంయుక్త ప్రచార వ్యూహం ఖరారు, సీట్ల సర్దుబాట్లు, ఉమ్మడి చిహ్నం వంటివి కీలక విషయాలుగా చర్చనీయాంశాలుగా ఉంటాయని వెల్లడైంది. సీట్ల సర్దుబాటు ఇండియా కూటమి పురోగతికి, ఉనికికి కీలక పరీక్ష అవుతుందని రాజకీయ విశ్లేషకులు తెలిపారు. ముందుగా ఓ సమన్వయ కమిటీ ఏర్పాటు జరుగుతుంది. దీనికి కన్వీనర్ ఎంపిక విషయంలో స్పష్టత రాలేదు. ముందుగా కమిటీని ఎంచుకుని అన్ని పార్టీలు కలిసికట్టుగా ముందుకు సాగే విషయంలో నిర్దిష్టతను సాధిస్తాయని వెల్లడైంది. ఎన్‌డిఎను ఎదిరించేందుకు ముందుగా తమ మధ్య సమన్వయం,




లుకలుకల సర్దుబాట్లు కీలకమని పార్టీల నేతలు భావిస్తున్నారు. కూటమికి కనీస ఉమ్మడి కార్యక్రమం (సిఎంపి) అవసరం. దీని ద్వారా దేశవ్యాప్తంగా పలు విషయాలపై బిజెపికి వ్యతిరేకంగా ఉద్యమించడం, ప్రజలకు ఇండియా కూటమి గురించి మరింతగా పరిచయం చేయడం ప్రధాన విషయాలుగా ఎంచుకున్నారు. లోగో ఖరారు చేసుకోవడం, సీట్ల సర్దుబాట్లకు ప్రాధాన్యత ఇస్తారని వెల్లడైంది. సిఎంపి ఖరారుకు కొన్ని ప్యానెల్స్ ఏర్పాటు అవుతాయి.



## డ్రగ్స్ విక్రయిస్తున్న ఇద్దరి అరెస్టు

హైదరాబాద్, ఆగస్టు 30:
నిషేధిత డ్రగ్స్‌కు సంబంధించిన స్టెరాయిడ్స్, క్యాప్సూల్స్ విక్రయిస్తున్న ఇద్దరిని సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. బుధవారం ఆర్సీపురంలో ఏసీపీ నర్సింహారావు, యాంటీ డ్రగ్ కంట్రోలర్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజమౌళి మీడియాకు వెల్లడించిన వివరాల ప్రకారం.. చాంద్రాయణగుట్టకు చెందిన అబ్దుల్ ఖాదర్ జిమ్ నిర్వహిస్తున్నాడు. బాడీ మజిల్స్ త్వరగా పెరగడానికి ఉపయోగించే నిషేధిత డ్రగ్స్ (స్టెరాయిడ్స్, క్యాప్సూల్స్)ను కస్టమర్లకు విక్రయిస్తున్నాడు. వీటిని చాంద్రాయణగుట్టకు చెందిన మహ్మద్ ఇబ్రహీం (క్యాబ్ డ్రైవర్) సహకారంతో ఒక్కో ఇంజక్షన్ బాటిల్ రూ.300కు తెచ్చి జిమ్‌లో రూ.వెయ్యి నుంచి రూ.1,400 విక్రయిస్తున్నాడు.

## 3,4 తేదీలలో ఇంజనీరింగ్ స్పాట్ అడ్మిషన్లు

హైదరాబాద్, ఆగస్టు 30:
రాష్ట్రంలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరంలో సీటు వచ్చిన విద్యార్థులు అదే కాలేజీలో ఇంటర్నల్ స్లైడింగ్ ద్వారా సీట్లు మార్చుకునేందుకు సాంకేతిక విద్యాశాఖ అవకాశం కల్పించింది. తమ సీట్లు మార్చుకోవాలనుకునే విద్యార్థులు సెప్టెంబర్ 1వ తేదీన స్లైడింగ్‌లో పాల్గొనాలని అధికారులు సూచించారు. స్పాట్ అడ్మిషన్ల కోసం సెప్టెంబర్ 1వ తేదీన కాలేజీలు నోటిఫికేషన్ జారీచేయాలని, 2న ఖాళీల వివరాలను ప్రకటించి 3, 4 తేదీల్లో స్పాట్ అడ్మిషన్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం ఇంజినీరింగ్ కోర్సుల్లో 18,815 సీట్లు ఖాళీగా ఉండగా, ఈ సీట్లను ఇంటర్నల్ స్లైడింగ్, స్పాట్ అడ్మిషన్ల ద్వారా భర్తీ చేసుకునే అవకాశం కల్పించారు.

# డీఎస్సీతో కాంగ్రెస్ బెంబేలు



హైదరాబాద్, ఆగస్టు 30 :
రాష్ట్రంలో ఉపాధ్యాయ నియామకాల ప్రక్రియ ప్రారంభం కావడంతో కాంగ్రెస్ నాయకులు బెంబేలెత్తుతున్నారని, ప్రభుత్వాన్ని విమర్శించే అవకాశం లేకుండా పోయిందన్న అక్కసుతో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విద్యాశాఖ మంత్రి పీ సబితాఇంద్రారెడ్డి మండిపడ్డారు. తప్పుడు ఆరోపణలతో కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి పొందేందుకు కుయుక్తులు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వాస్తవాలను పూర్తిగా వక్రీకరించే కుటిలయత్నం చేస్తున్నారని బుధవారం ఆమె ట్వీట్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుండటాన్ని కాంగ్రెస్ నేతలు తట్టుకోలేకపోతున్నారని దుయ్యబట్టారు. గత తొమ్మిదేండ్లలో ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి రూ.1,87,269 కోట్లు ఖర్చుచేసిందని వివరించారు. 2017లో 8,972 టీచర్ పోస్టులు, ఇటీవల 5,089 టీచర్ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. తొలిసారిగా 796 ప్రాథమిక, 727 స్కూల్ అసిస్టెంట్ పోస్టుల చొప్పున మొత్తంగా 1,523 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టులను భర్తీచేయాలని నిర్ణయించామని వెల్లడించారు. గురుకులాల్లో 11,715 పోస్టులను భర్తీచేశామని, మరో 12,150 సిబ్బంది నియామకాల ప్రక్రియ కొనసాగుతున్నదని వివరించారు.

## వరంగల్‌లో రౌడీషీటర్ హత్య

### రాడ్లతో దాడిచేసి చంపిన యూపీ వాసులు






వరంగల్ ఆగస్ట్ 30 (ప్రజామంటలు): మొదట కత్తులతో తిరిగాడు.. హల్చల్ చేశాడు. తర్వాత నెమ్మదిగా రాజకీయం నేర్చుకున్నాడు. సెటిల్మెంట్లకు దిగాడు. ఈ మధ్య ఒక సెటిల్ మెంట్ వ్యవహారం బెడిసికొట్టింది. అంతే ఆ రౌడీషీటర్ దారుణంగా చచ్చాడు. వరంగల్‌లోని శివనగర్‌లో రౌడీషీటర్ సయ్యద్ నజీర్ హత్యకు గురయ్యాడు. అర్ధరాత్రి దుండగులు కత్తులతో దారుణంగా హతమార్చారు. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సుమారు 11 మంది నజీర్‌ను చుట్టు ముట్టి రాడ్లతో దాడి చేశారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీకి తరలించారు. సయ్యద్ నజీర్ శివానగర్ లోని తన అత్తగారింట్లో ఉంటూ వరంగల్ రైల్వేస్టేషన్ లో స్టాల్ నిర్వహిస్తున్నాడు. అతడికి రైళ్లలో 'కీ' చైన్లు విక్రయించే ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వారితో పరిచయం ఏర్పడింది. వారు రైల్వేస్టేషన్ కు సమీపంలో గది తీసుకుని ఉంటున్నారు. 15 రోజుల క్రితం శివనగర్ కు చెందిన ఓ వ్యక్తితో ఉత్తర ప్రదేశ్ వ్యక్తులు గొడవపడ్డారు. ఈ క్రమంలో రైల్వేస్టేషన్ సమీపంలోని బార్ వద్ద ఘర్షణ జరిగింది. ఈ ఘటనపై మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఇరువర్గాలకు చెందిన వారు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. ఘర్షణ పడిన ఇద్దరి మధ్య నజీర్ సయోధ్య కుదిర్చాడు. మంగళవారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వారు ఉంటున్న ఇంటికి అతడు వెళ్లాడు. అక్కడ నజీర్, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన వ్యక్తుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఈ క్రమంలో వారంతా చుట్టుముట్టి రాడ్లతో నజీర్‌పై దాడి చేసి చంపేశారు.

**ఒక్కడు తప్ప అంతా జంప్.....**
అనంతరం 11 మంది అర్ధరాత్రే పారిపోగా.. వికాస్ అనే యూపీ వాసి మాత్రం తన భార్య గర్భంతో ఉండటంతో వెళ్లకుండా ఉండిపోయాడు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. హత్యకు గురైన నజీర్ వెంట ఉన్న ఉమేశ్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. అతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు.

**ఉమేశ్ దొరికితే పూర్తి కారణాలు..**
ఉమేశ్ దొరికితే ఈ హత్యకు గల పూర్తి కారణాలు తెలిసే అవకాశముందని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు నజీర్ కు భార్య రిజ్వానా బేగం, నలుగురు కుమార్తెలు ఉన్నారు. నజీర్ భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మిల్స్ కాలనీ సీ.ఐ. సురేశ్ కుమార్ తెలిపారు.

## ప్రజానాడి




# కోట్లాది నిధులతో నీటి వనరుల అభివృద్ధి



## సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్

(రామ కిష్టయ్య సంగన భట్ల)..
ధర్మపురి ఆగస్ట్ 30 (ప్రజా మంటలు): తెలంగాణ ప్రభుత్వం వందల కోట్లు వెచ్చించి కుంటలు, కెనాళ్ళు, రిజర్వాయర్ల అభివృద్ధి, తద్వారా ద్వారా చేపల అభివృద్ధి జరిగి మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధికి ఎంతో దోహద పడుతున్నదని సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఎల్లంపల్లి బ్యాక్ వాటర్ లో ప్రతి సంవత్సరం 6 లక్షల చేపపిల్లలు నీటిలో వదలడం జరుగుతుందని మొదటి విడతగా 80 వేల చేప పిల్లలను ధర్మపురి వద్ద గోదావరిలో వదలడం జరిగిందన్నారు. ధర్మపురి మండలం, పట్టణంలో బుధవారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సమీకృత మత్స్య అభివృద్ధి పథకం క్రింద మత్స్యకారులకు వంద శాతం సబ్సిడీ పై అందించనున్న 80 వేల చేప పిల్లలను గోదావరి నీటిలోకి విడుదల చేశారు.. కుల వృత్తులను ప్రోత్సహిస్తూ మరింతగా చేపల పెంపు జరగాలని ముఖ్యమంత్రి ఈ కార్యక్రమంను చేపట్టారని, చెరువుల మరమ్మత్తులు వలన అవి నిండుకుండలా మారాయని,దాంతో చేపల అభివృద్ధి చేకూరిందని అన్నారు. అంతకు ముందు మంత్రి మండలం లోని నెరేళ్ల వద్ద-9 లక్షల ఎస్డీఎఫ్ నిధులతో నిర్మించ తలపెట్టిన ఉమ్మడి గోవింద్ పల్లె-నెరేళ్ల మున్నూరు కాపు కుల సంఘ భవనానికి శంకుస్థాపన జరిపారు. అలాగే క్యాంప్ కార్యాలయంలో మంత్రి సమక్షంలో వెల్గటూర్ మండలం ముత్తునూర్ కు చెందిన సుమారు వంద మంది బిజెపి, కాంగ్రెస్ పార్టీల నుండి కార్యకర్తలు బీఆర్ ఎస్ పార్టీలోచేరగా ఆయన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చివరగా దేవస్తానం నిర్వహించిన గోదావరి మహా హారతి కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హారతి పట్టారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి ఎంపీపీ చిట్టిబాబు జెడ్పీటీసీ అరుణ, మున్సిపల్ చైర్ పర్సన్ సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, వైస్ చైర్మన్ సునీల్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# హెచ్ 2 హెచ్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థికి చేయూత



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30 (ప్రజామంటలు):**
హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం దాతల సహకారంతో వైద్య విద్యార్థి బత్తుల లోకేష్‌లి అనే విద్యార్థి సురభి మెడికల్ కాలేజీ, సిద్దిపేట్ లో ఎంబిబిఎస్ మూడవ సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించినట్లు ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవి నాయక్ తెలిపారు. మూడే రవి నాయక్ మాట్లాడుతూ.... దాత విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎర్ర అనూష వారి సహకారంతో లోకేష్ కి తన పుట్టిన రోజు సందర్భంగా ఒక నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు. రాబోయే రోజుల్లో లోకేష్ కు ఎం.బీ.బీ.ఎస్. పూర్తి అయ్యేంతవరకు ఈ ఆర్థిక సహాయాన్ని కొనసాగుతుందని దాత అనూష తెలిపారు.

# మంజునాథ యాదవ సంఘం కొత్త కమిటీ



**చిల్పూర్ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
మండలంలోని కొండపురం గ్రామంలో మంజునాథ యాదవ సంఘం కొత్త కమిటీ ఎలక్షన్ కమిషనర్ శంకర్ మరియు మాజీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కొత్త కమిటీని ఎన్నుకోని అనతరం శాలువలతొ సత్కరించడం జరిగింది. అధ్యక్షుడు ఉప్పర్ గణేష్, ఉపాధ్యక్షుడు కొండ రాజయ్య, కార్యదర్శి గుండెబోయిన రాజయ్య, కోశాధికారి పెల్లి శ్రీధర్, డైరెక్టర్లు బొమ్మర రాజు, గాలి సమ్మయ్య, కొండ వెంకటేష్, బొమ్మెర స్వరూప, తోడేంగల సమ్మక్క తో ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. సభ్యులు కనకయ్య, ఐలయ్య, సమ్మయ్య, పరశురాములు, రాజు, గట్టయ్య, కిషన్, కృష్ణంరాజు, మరియు సురేష్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## విరించి స్వప్నిక కు ఫేస్ బుక్ మిత్రుల విరాళాలు రూ.1.17 లక్షలు



**ధర్మపురి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
ధర్మపురి కి చెందిన విరించి స్వప్నిక ఇటీవల పవర్ లిఫ్టింగ్ విభాగంలో షార్జాలో జరిగిన ఏషియన్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్ సాధించిన విషయం తెలిసిందే. స్వప్నిక ఇట్టి పోటీల్లో పాల్గొనక ముందు తను షార్జా వెళ్లడం కోసం ఆర్థికపరంగా విరాళాలు అందించి ప్రోత్సాహం ఇవ్వాలని కోరుతూ ఈ నెల 4 న ఫేస్ బుక్ లో పోస్ట్ చేయడం జరిగింది. తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎన్నారైలు, ఇతర దాతలు కలిసి స్వప్నిక తల్లి శ్రీలత బ్యాంకు ఖాతాకు రూ. 1.17 లక్షలు విరాళాలు పంపించగా, వాటిని ఎస్.బి.ఐ. బ్యాంక్ మేనేజర్ దినేష్ చేతుల మీదుగా పంపిణీ చేయించడం జరిగింది.




ఎస్ఎస్ఎస్ఎం డిజి స్కూల్లో ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో 6 జిల్లాల బౌద్ధిక్ ప్రముఖ్ అశోక్ రావు విచ్చేసి విద్యార్థులకు రక్షాబంధన్ ప్రాశస్త్యాన్ని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఏ. రాజేందర్, సీనియర్ ఉపాధ్యాయులు ఎన్. శ్రీనివాస్ చారి, ఉపాధ్యాయ బృందము, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మరో ముగ్గురు అధికారులపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

**- సమాచార కమీషన్ తీర్పులను కూడా లెక్కచేయని జిల్లా పంచాయతీ అధికారులు**

**- జిల్లా కలెక్టర్ ఆదేశాలు సైతం భేఖాతర్ చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి**



**బుగ్గారం ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం సమాచారం పై బుధవారం ముగ్గురు అధికారుల మీద ప్రముఖ ఆర్టీఐ కార్యకర్త చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఇచ్చిన 16 కేసుల తీర్పులను కూడా జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలోని ప్రజా సమాచార అధికారి, అప్పిలేట్ అధికారి లెక్క చేయడం లేదన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వెలువడిన మెమోలను, అధికారిక ఉత్తర్వులను కూడా భే- ఖాతర్ చేస్తూ సమాచారం ఇవ్వడం లేదన్నారు. వీరిపై చట్టపరమైన చర్యలు తీసుకొని సమాచార కమీషన్ ఇచ్చిన 16 కేసుల తీర్పు సమాచారంలతో పాటు డిపివో కార్యాలయం యందు పెండింగ్ లో ఉన్న మిగతా దరఖాస్తుల సమాచారం కూడా వెంటనే ఇప్పించాలని ఆయన జిల్లా కలెక్టర్ ను కోరారు. అలాగే బుగ్గారం జి.పి.లో చేయని పనులకు, పాత పనులకు కొత్తగా దొంగ ఎంబి రికార్డులు, తప్పుడు రికార్డులు సృష్టించిన ఆర్ డబ్లూఎస్ ఎ.ఇ. వివేకానంద్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈయన ఇచ్చిన దొంగ రికార్డులతో లక్షలాది రూపాయల నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆయన ఆరోపించారు. నిధుల దుర్వినియోగం పై జరిగిన విచారణ సమయంలో వాటిని కప్పిపుచ్చు కోవడానికి ఆర్ డబ్లూఎస్ ఎ.ఇ. వివేకానంద్ తప్పుడు వాంగ్మూలం అందజేశారని చుక్క గంగారెడ్డి పిర్యాదు లో పేర్కొన్నారు. గత సర్పంచ్ కాలంలో సరిపోయే విధంగా నిధులు లేని కారణంగ అప్పుడు చెల్లించని బిల్లులకు కొత్తగా రికార్డులు చేశానని ఆర్ డబ్లూఎస్ ఎ.ఇ. వివేకానంద్ వాంగ్మూలం ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ట్రెజరీ కార్యాలయ రికార్డుల ప్రకారం గత సర్పంచ్ కాలం నాటి నిలువ రూ. 20,73,422 -00 లు నూతన సర్పంచ్ హయాంలోకి వచ్చాయని చుక్క గంగారెడ్డి ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ కు తెలిపారు. కాగా గత శుక్రవారం కూడా ఆరుగురు పంచాయతీ ఉన్నతాధికారులపై చుక్క గంగారెడ్డి జిల్లా కలెక్టర్ యాస్మిన్ బాషా కు పిర్యాదు చేశారు. నిధుల దుర్వినియోగం బుజువై లక్షలాది రూపాయలు రికవరీ చేసి కూడా బాధ్యులైన సర్పంచ్ మూల సుమలత శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోలేదని ఆయన ఆరోపించారు.

# ఓటు హక్కు వినియోగించుకోవడం మనందరి భాధ్యత: ఆర్డీవో సోమ రాజేశ్వర్





**కోరుట్ల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణంలో అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఓటర్ నమోదు మరియు అవగాహన సదస్సు ఆర్డిఓ సోమ రాజేశ్వర్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ.... 18 సంవత్సరాల వయస్సుతో అర్హత కలిగిన యువతీ యువకులందరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటు హక్కు పొందిన వారందరూ ఎన్నికల్లో విధిగా పాల్గొని ఓటు వేయాలని పేర్కొన్నారు. ఈవీఎంల పనితీరు ఓటు వేసే విధానాన్ని వివరించారు. ఓటు హక్కు వినియోగించుకునే క్రమంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా బాధ్యతగా మన ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో రాజేశ్వర్ వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యక్షంగా ఈవీఎం మిషన్ల వినియోగంతో విద్యార్థులందరికీ ఓటు వేయడంపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల తహసిల్దార్ ఇట్యాల కిషన్, డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాస్, కళాశాల కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ లక్ష్మీ భవాని, సీనియర్ ఉపన్యాసకులు బట్టు హరికృష్ణ, రెవెన్యూ సిబ్బంది మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**- భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు: మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**జనగామ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్లు రోహిత్ సింగ్, సుహాసిని లతో కలిసి పాలకుర్తి మండలం వల్మిడి గ్రామం. శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి పర్యటన పై సంబంధిత అధికారులతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్షేత్రస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ%ూ%. వచ్చే నెల 4వ తేదీన ముఖ్యమంత్రి గారి పర్యటన ఉన్నందున ఆలయ పరిసర ప్రాంతాల్లో సెప్టెంబర్ 1 నుండి 4 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుటకు ఇప్పటికే పనుల వారీగా అధికారులను విభజించడం జరిగిందని వారికి కేటాయించిన పనులను పూర్తి స్థాయిలో నిమగ్నమై ఉన్నారని రేపటి లోగా సంబంధిత పనులు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న జీయర్ స్వామి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీ లు, తదితరులు హాజరవుతారని తెలిపారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ వెలుగులు, అలంకరణ, పరిశుభ్రత సానిటేషన్, త్రాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్, హెల్ప్ డెస్క్ సెంటర్లు, మెడికల్ క్యాంపులు, సాంస్కృతిక కార్యక్రమాలు సౌండ్ సిస్టం వేదిక పార్కింగ్ విషయ సూచిక బోర్డులు తదితర పనులకు ప్రత్యేక అధికారులను నియమించినందున అధికారులు అందరి సమన్వయంతో పర్యటన, ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. వల్మిడి,లో పార్కింగ్, హెలిప్యాడ్, కార్యక్రమాలు జరుగు ప్రదేశాలు, జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సమావేశంలో స్టేషన్ఘన్పూర్ ఆర్డీవోలు రామ్మూర్తి, డిఆర్డిఓ పిడి రాంరెడ్డి, జెడ్పిసిఓ అనిల్ కుమార్, ఆలయ కాంట్రాక్టర్ నరసింహారెడ్డి, డిఎంహెచ్ ప్రశాంత్, డీఎఓ వినోద్ కుమార్, ఆలయ చైర్మన్ దేవేందర్, సర్పంచ్ సైదులు, ఎఫ్పిసి వైస్ చైర్మన్ వేణుగోపాల్, సిపిఓ ఇస్మాయిల్, ఈఈపి ఆర్ చంద్రశేఖర్, ఈఆర్ అండ్ బి హుస్సేన్, డిఎస్ఓ రోజ రాణి, పాలకుర్తి ఆలయ ఈవో లక్ష్మీ ప్రసన్న, అన్ని విభాగాల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న డా. భోగ శ్రావణి



**జగిత్యాల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
అర్బన్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో శ్రీ భక్త ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డా. బోగ శ్రావణి ప్రవీణ్. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల ఇంచార్జ్ జున్ను రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు దుంపేట సతీష్, దళిత మోర్చా అర్బన్ మండలం అధ్యక్షులు బాపురపు గంగన్న, జగిత్యాల అర్బన్ బీజేవైఎం జనరల్ సెక్రటరీ బాపురపు శేఖర్, ఉపాధ్యక్షులు రాగుల విజయ చందర్, సుదర్శన్, శ్రీకాంత్, గంగారెడ్డి, లింగారెడ్డి, వరుణ్, దామోదర్ రావు మరియు ఆలయ సిబ్బంది.

# ప్లేట్స్ నోట్ బుక్స్ పెన్సు వితరణ చేసిన వనిత క్లబ్ గ్రేటర్ జనగామ



**జనగామ ఆగస్టు 30 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా లింగాల గణపురం మండలం మాణిక్యపురం ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులకు వనిత క్లబ్ గ్రేటర్ జనగామ వారు సుమారు 7 వేల రూపాయల విలువ గల వస్తువులను పిల్లలకు పంపిణీ చేశారు. స్థానిక ప్రధానోపాధ్యాయులు నామాల వెంకట్ రాజు అధ్యక్షతన సమావేశంలో ఎస్ఎంసి చైర్పర్సన్ గంగుల అబ్బులు. క్లబ్ అధ్యక్షురాలు వరూధిని, కార్యదర్శి అనుజ, ట్రెజరర్ నాగమణి మాట్లాడారు. ముఖ్యంగా ఎక్స్టెన్షన్ చైర్ పర్సన్ గంగిశెట్టి మనోజ్ కుమార్ మాట్లాడుతూ.... మునుముందు ప్రభుత్వ పాఠశాల చదివే పేద పిల్లలందరికీ మునుముందు మా క్లబ్ యొక్క సహకారాలు ఉంటాయని తెలిపారు. ఉపాధ్యాయులు జూలూరి రమేష్, నిమ్మ జయపాల్ రెడ్డి, బొంగోని శ్రీనివాస్, అజయ్ పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ ప్రతిష్ట పాల్గొన్న జెడ్పి చైర్పర్సన్ దావ వసంత



**జగిత్యాల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
అర్బన్ మండలం హస్నాబాద్ గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం లో భాగంగా హెూమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ .అనంతరం ఆలయ కార్యవర్గం జెడ్పీ చైర్ పర్సన్ ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మన్ రావు, ఎంపీటీసీ మల్లారెడ్డి, ఆలయ ఛైర్మేన్ వెంకట్ రావు, ప్రధాన కార్యదర్శి జలగం సాగర్ రావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్, గ్రామ నాయకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలను మరచిన బిఆర్ఎస్ ప్రభుత్వం



**జనగామ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
బిఆర్ఎస్ ప్రభుత్వం హామీలను మరచిపోయిందని తెలుగుదేశం పార్టీ జనగామ నియోజకవర్గ ఇంచార్జి రామిని హరీష్ ఎద్దేవా చేశారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎ.ఒ. కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ.... గతంలో ఇచ్చిన ఇల్లు లేని పేదవారికి ఖాళీ స్థలం ఉంటే ?5లక్షల రూపాయలు ఇస్తామని చెప్పి మరిచిపోయారని, నిరుద్యోగులకు నెలకు నిరుద్యోగ భృతి ? రూ. 3016 లు ఇస్తానని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదన్నారు. అలాగే ధరణిలో ఉన్న లోపాలను సరిగా చేయాలని రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ వడ్డీతో సహా పూర్తిస్థాయిలో రైతులకు చెల్లించాలని, దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలని, మహిళా సంఘాలకు వడ్డీ రైయితిని బ్యాంకులో జమ చేయాలని, ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని, గిరిజనులకు మైనార్టీలకు 12% ఇస్తామన్న రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి ఎల్లేష్, సీసా శ్రీధర, చీకట్ల నవీన్, బాల నరసయ్య, బైరు బాబు, కనకరాజ్, సురేష్, గడ్డం కృష్ణ, చోటేమియ, కలిమ్, సన్నీ, కొలిపాక రాములు, పరకాల శ్రీను, శ్రీనివాస్, యెల్లరెడ్డి, సాగర్, ప్రవీణ్, అరవింద్, గోల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆర్మీ జవాన్లకు రాఖీలు కట్టిన ఎస్.పీ. కాలేజీ స్టూడెంట్స్



**సికింద్రాబాద్ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
పద్మారావునగర్ లోని సర్దార్ పటేల్ కాలేజీ విద్యార్థినులు బుధవారం మారేడ్ పల్లిలోని ఏవోసీ ఆర్మీ సెంటర్%--%1 లో రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వంద మంది భారత సైనికులకు రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో ఆర్మీ అధికారులు, కాలేజీ అధ్యాపకులు టి.అమర్ సింగ్, సునీత, నాగలక్ష్మీ పాల్గొన్నారు.



బీసీ సంఘాల జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య టీపీసీసీ మాజీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య నివాసంలో భేటీ అయ్యారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బీసీ సభ్యులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, బిసి ల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. మీ డిమాండ్లను ఆదిష్టానం దృష్టికి తీసుకువెళతానని పొన్నాల లక్ష్మయ్య హామి ఇచ్చారు.

# 11, 12వ వార్డులలో గడప గడపకు తిరిగిన కొమ్మూరి



**జనగామ ఆగస్టు 30 (ప్రజామంటలు):**
జనగామ పట్టణంలోని 11వ 12వ వార్డు పరిధిలోని కరెంట్ ఆఫీస్ నుంచి పెద్దమోరి వరకు అలాగే వివర్స్ కాలనీలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి శ్రీరాం శ్రీనివాస్ 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ కాంటెస్ట్ అభ్యర్థి బొంతపెల్లి నాగరాజు తో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రజలని ఆప్యాయంగా పలకరిస్తూ మార్నింగ్ వాక్ విత్ కొమ్మూరి కార్యక్రమంలో జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు డిక్లరేషన్ యూత్ డిక్లరేషన్ ఎస్ సి, ఎస్.టి డిక్లరేషన్ లో పథకాలను వెంటనే అమలుపరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి బండి సుధాకర్ గౌడ్, జనగామ జిల్లా నాయకులు ఉడత రవి యాదవ్, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, జనగామ పట్టణ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, ఆలెటీ సిద్దిరాములు, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల లక్ష్మయ్య, బిర్రు సత్యనారాయణ, కొడం శ్రీనివాస్, రచ్చ సత్యనారాయణ, ఎనగందుల వెంకటేష్, దొంతుల వెంకటేష్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, కాముని సమ్మయ్య, శ్రీనివాస్, నోముల రాజు, వల్లాల బాను చందర్, లుంబ నాయక్, రచ్చ శ్రీను, మాచర్ల శ్రీను, పండ్ల శ్రీనివాస్, విజయ్ ప్రకాష్, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్న మృతదేహానికి రాఖీ కట్టిన చెల్లి



**పెద్దపల్లి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
పెద్దపల్లి జిల్లాలో పండుగ రోజు హృదయ విదారక ఘటన జరిగింది. ఎలిగేడు మండలం ధూలికట్ట గ్రామానికి చెందిన చౌదరి కనకయ్య అప్పటివరకు సంతోషంగా ఉండి, అంతలోనే గుండె పోటుతో ఒక్కసారిగా కుప్ప కులిపోయాడు. బుధవారం రోజు రాఖీ కట్టడానికి వచ్చిన మృతుడి సోదరి గౌరమ్మ అంత దుఃఖంలోనూ అన్న మృతదేహానికి రాఖీ కట్టింది. ఈ దృశ్యాన్ని చూసిన గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

# పూర్తి మెజార్టీ ఉండగా..బిల్లుపై బీజేపీ కున్న ఇబ్బందేంటి

## - కాంగ్రెస్ 12 అంశాల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ఒకే కాని అమలులో వారికున్న చిత్తశుద్దిపైనే అనుమానాలు


## - టిక్కెట్ల కేటాయింపులో మాదిగలకు కేసీఆర్ అన్యాయం




**సికింద్రాబాద్ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
కేంద్రంలో సంపూర్ణ మెజారిటీ కలిగి ఉన్నప్పటికీ బీజేపీ ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆలస్యం చేయడం సరికాదని, వెంటనే పార్లమెంట్ లో బిల్లు పెట్టకపోతే దోషిగా నిలబడాల్సి వస్తుందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ అన్నారు. బుధవారం పార్శీగుట్టలోని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ..మోదీ ప్రభుత్వంలో వారికి అవసరమైన బిల్లులను పెట్టి, చట్టాలుగా చేసుకుంటున్నప్పటికీ , ఎందుకో వర్గీకరణ బిల్లు మాత్రం ముందుకు తీసుకురావడం లేదన్నారు. బిల్లు పెడితే వచ్చే ఎన్నికల్లో సహకరిస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇటీవల చేవెళ్ళ సభలో విడుదల చేసిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ ను స్వాగతిస్తున్నామన్నారు. డిక్లరేషన్ లోని 12 అంశాలను అమలు చేస్తే దళితులు, గిరిజనులకు ఉమ్మడి ప్రయోజనాలు కలుగుతాయని, కాని అమలు చేయడం లో కాంగ్రెస్ చిత్తశుద్ధిపైనే అనుమానాలు ఉన్నాయన్నారు. తమ అనుమానాలు నివృత్తి చేయడానికి ఏఐసీసీ అద్యక్షుడు మల్లికార్జున ఖర్గే వివరణ ఇవ్వాలని కోరారు. రెడ్డిలకు 5, 10 ఎకరాల భూమి ఉండాలని రేవంత్ రెడ్డి కోరుకున్నట్లుగా దళితులకు కూడా ఉండాలని ఎందుకు డిక్లరేషన్ లో పెట్టలేదని మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణ పై కాంగ్రెస్ కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రధాని మోదీని ఉద్దేశించి కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఖర్గే చొరవతీసుకొని రాహుల్ గాంధీతో లేఖ రాయించాలన్నారు. వచ్చే నెలలో అపాయిమెంట్ కోరుతూ సీఎం కేసీఆర్ కు లేఖ రాశామని, మాదిగలకు న్యాయబద్దంగా రావాల్సిన టిక్కెట్ లను వారికి కేటాయించాలని, మధిర, తుంగతుర్తి, చెన్నూరు, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గాల్లో మెజారిటీ ఉన్న మాదిగలను కాదని, మాలలకు టిక్కెట్లు ఇవ్వడం ఏమిటని కేసీఆర్ ను ప్రశ్నించారు. టిక్కెట్లు ఇవ్వడమనేది కేసీఆర్ ఇష్టమైనప్పటికీ, ఏ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి టికెట్ నిరాకరించారో, అదే సామాజిక వర్గంలో మరొకరికి టికెట్ ఇవ్వాలనేది తమ డిమాండ్ అని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు.

# కనుమరుగైన జైన దేవాలయం వెల్ది గ్రామంలో చారిత్రక ఆధారాలు గుర్తింపు : డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి





**జనగామ ఆగస్టు 30 (ప్రజామంటలు):**
జనగామ జిల్లా అంతట రాష్ట్రకూట కల్యాణి చాళుక్యుల కాలానికి చెందిన అనేక జైన చారిత్రక ఆధారాలను వెలుగులోకి తెచ్చిన డిస్కవర్ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి బుధవారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం, వెల్ది గ్రామంలో కాలగర్భంలో కలిసిపోయిన జైన దేవాలయం చారిత్రక ఆధారాలను గుర్తించారు.గ్రామ పంచాయతీ సెక్రటరీ సాయిబాబా, గ్రామస్థులతో కలసి గ్రామాన్ని పరిశోధించారు. గ్రామంలోని నాగులకుంట పై భాగంలో నాగులయ్య నాగులమ్మ శిల్పాల వద్ద కనుమరుగైన జైన దేవాలయానికి చెందిన తీర్థంకరుని పీఠం, జైన దేవాలయంకు చెందిన రాతి స్తంభాలు, ఇతర శిల్పాలను పరిశోధకుడు గుర్తించారు. ఉంది.నల్లటి గ్రానైట్ శిలతో ఉన్న ఈ పీఠంపై అందంగా చెక్కిన మూడు సింహాలు ఉన్నాయి. సింహం వాహనంగా కలిగిన తీర్థంకరుడు వర్ధమాన మహావీరుడు. సుమారుగా ఐదు అడుగుల ఎత్తైన వర్ధమాన మహావీరుడు ధ్యాన భంగిమలో కూర్చొనిఉ ఒడడానికి అనువుగా రాతి పీఠము ఉన్నట్లు పరిశోధకుడు తెలిపారు. ఇక్కడి జైన తీర్థంకర శిల్పం స్టేషన్ ఘనపూర్ మండలంలోని మీదికొండలో లభించిన రెండు తీర్థంకరులను పోలి ఉండే అవకాశం ఉంది. గ్రామస్తులు కనుమరుగైన జైన దేవాలయంలోని మహిషాసుర మర్ధిని శిల్పానికి గుడి కట్టి పోచమ్మగా పూజిస్తున్నారు. నాగరాజు, చాముండి శిల్పాలను హనుమాన్ గుడిలోని ప్రతిష్టించారు. పూర్వము గ్రామం ఇక్కడే ఉండేది. సుమారుగా 10 అడుగుల ఎత్తు ఉన్న "బొడ్రాయి" ని ఇక్కడి నుండి తరలించి గ్రామ పంచాయతీ వద్ద పునః ప్రతిష్టించారు. నాగులమ్మ గుడి వద్ద పురావస్తు శాఖ త్రవ్వకాలు చేపడితే మరిన్ని ఆధారాలు లభించే అవకాశం ఉందని రత్నాకర్ రెడ్డి అభిప్రాయం వెల్లడించారు.

# ఒప్పంద ఉద్యోగుల దీక్షకు మద్దతు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా. భోగ శ్రావణి



**జగిత్యాల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
జిల్లా కేంద్రంలోని స్థానిక తహసిల్ చౌరస్తా వద్ద జిల్లా తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆద్వర్యంలో తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్షా నందు ఒప్పంద ప్రాతిపాదికన పని చేస్తున్న ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, మినిమం టైం స్కేల్ అమలు చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలియజేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ డా. బోగ శ్రావణి. సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్ట్ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలి. ఎస్ ఎస్ఏ ఉద్యోగులను వెంటనే రెగ్యులరేషన్ చేయాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులకు హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ మరియు విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగులకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలి. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ నీళ్లు నిధులు నియామకాలు అని కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో ప్రభుత్వ రంగానికి చెందిన అన్ని వర్గాల వారు తమ కనీస హక్కుల కోసం పోరాడవలసిన పరిస్థితి నెలకొంది, ఈ సమగ్ర శిక్ష అభియాన్ కి సంబంధించినటువంటి సాలరీస్ అనేవి కేంద్ర ప్రభుత్వం నుండి 60% వస్తే రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాచింగ్ గ్రాంట్ కింద 40% వస్తాయి, కానీ రాష్ట్ర ప్రభుత్వం నుండి మ్యాచింగ్ గ్రాంట్ రావడం లేదు,అదేవిధంగా చూసినట్లయితే వివిధ రాష్ట్రాలలో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్ అయ్యారు మరియు కనీస పే స్కేల్ వారికి అందుతుంది కానీ మన రాష్ట్రంలో మాత్రం అది ఇంతవరకు అమలు కాలేదు. ఒక మహిళ విద్యాశాఖ మంత్రిగా ఉన్న మీరు విద్యా శాఖలో ఉన్నటువంటి సమస్యలు మీకు అర్థం కావడం లేదా సమగ్ర శిక్ష అభియాన్ మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించవలసిన బాధ్యత మీకు లేదా అని మేము అడుగుతున్నాం. బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ప్రజా గోస బిజెపి భరోసా అందిస్తోంది మరొకసారి బిజెపి తరఫున తప్పకుండా ప్రజా సమస్యలపై అండగా ఉండి పోరాడుతామని బిజెపి పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

# చలించిన హృదయం అధికారం లేకున్నా ఆపదలో అండగా రామిని హరీష్

**జనగామ ఆగస్టు 30 (ప్రజామంటలు):**
ఇటివల ప్రమాదవశాత్తు కాళ్లు విరిగిపోయి ఇబ్బందులు పడుతున్న పేద విద్యార్థుల యోగ క్షేమాలను మహాసభ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జీ తాటి కుమార్ ను అడిగి తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు రామిని హరీష్ వెంటనే స్పందించి బుధవారం ఆసుపత్రికి వచ్చ ఇద్దరు విద్యార్థుల కుటుంబాలకు చెరొక పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి తన మంచి మనస్సును చాటుకున్నారు. తాటి కుమార్ మాట్లాడుతూ అనుకోలేదు నా ద్వారా విషయం తెలుసుకొని ఇంత తొందరగా స్పందించి కుటుంబానికి ఆర్థిక సాయం చేస్తారని, పిల్లలకు ఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఆపరేషన్ నిర్వహించారు. రామిని హరీష్ కరోనా కష్టకాలంలో కూడా అనేక మందికి తన సహాయం అందించి ఆ కుటుంబాలకు తోడుగా నిలిచారు. చేసిన సహాయం నలుగురికి తెలివాల్సిన అవసరం



లేదు కుమార్ అన్న అని తన ఔనత్యాన్ని చాటుకున్న హరీష్ కు ధన్యవాదాలు తెలిపారు. గాయపడ్డది మన ఊరు పిల్లలు. స్థానికులుగా వారికి అండగా ఉండాల్సిన బాధ్యత మనది అన్న రామిని హరీష్ మాటలు అభినందనీయన్నారు. ఈ కార్యక్రమంలో లింగాల ఘనపూర్ మాజీ ఎంపీపీ, మాల మహాసభ జిల్లా అద్యక్షులు నీలం స్వామి, మాల మాల మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నాగభూషణం పాల్గొన్నారు.

# వంట గ్యాస్ ధర తగ్గించడంతో ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బీజేపీ నాయకులు



**జగిత్యాల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
ప్రధాని మోడీ పాలాభిషేకం వంట గ్యాస్ సిలిండర్ లపై 200 రూపాయల తగింపు అలాగే ఉజ్వల్ సిలిండర్లపై 400 రూపాయల తగింపు ప్రకటించిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ బిజెపి రాష్ట్ర నాయకులు ముదిగంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక తహశీల్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తుందన్నారు .పేద మహిళలను దృష్టిలో పెట్టుకొని వంటగ సిలిండర్లపై తగింపు ప్రకటించడం హర్షనీయమన్నారు. దేశంలోని సుమారు 13 కోట్ల మంది నిరుపేద మహిళలకు ఉజ్వల పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ప్రధాని మోడీ నాయకత్వంలోని భారతీయ జనతా పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి కుటుంబ పాలన అంతమొందించే దిశగా బిజెపి పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎ.సి.ఎస్. రాజు, సీపల్లి రవీందర్, అంకార్ సుధాకర్, చీటి శేఖర్ రావు, కిశోర్ సింగ్, మాజీ మున్సిపల్ అరువ లక్ష్మీ, విద్యా ఠాకూర్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ మరియు కోటి నవదుర్గ క్లబ్ ఆధ్వర్యంలో వరద భాధితులకు నిత్యావసరాల పంపిణి



**కోరుట్ల ఆగస్టు 29(ప్రజామంటలు):**
లయన్స్ క్లబ్ ఆఫ్ కొరట్ల మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ వారి ఆధ్వర్యంలో వరద బాధితులకు బియ్యం, నిత్యావసర సరుకులు మరియు దుప్పట్ల పంపిణి చేశారు. ఈ రోజు లయన్స్ క్లబ్ వారి ఎల్ సిఐఎఫ్ ఎమర్జెన్సీ గ్రాంట్ సర్వీస్ ప్రోగ్రాం ద్వారా మధ్యాహ్నం 12 గంటలకు స్థానిక సినారె భవన్ లో జరిగిన వరద బాధిత కుటుంబాలకు 50 మందికీ సుమారు ఒక్కొక్కరికీ 3000 రూపాయల విలువ గల నిత్యావసర సరుకులతో పాటుగా బియ్యం, దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో జిల్లా గవర్నర్ లయన్ అనుమాండ్ల రాజిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ.... లయన్స్ క్లబ్ ద్వారా మొన్నటి వరదలలో చాలావరకు కోల్పోయి భాదతో ఉన్నవారిని గుర్తించి వారికి ఉచితంగా కిట్లు అందివ్వడం జరిగింది.అలాగే ఎప్పుడు సమాజంలో ఉన్న అవసరాలను గుర్తిస్తూ వీలయినంత సహాయ సహకారాలు అందివ్వడం జరుగుతుంది అని చెప్పారు. ఇట్టి కార్యక్రమంలో ఉప గవర్నర్ సింహం రాజు కోదండరాం, జిల్లా కేబినెట్ సెక్రటరీ రమణా రెడ్డి, అడిషనల్ సెక్రటరీ మోర భద్రేషం, జిల్లా నాయకులు మధుసూధన్ రెడ్డి, మరియు గాట్ మెంబర్ వద్దేపల్లి శ్రీనివాసన్ , జిల్లా నాయకులు డాక్టర్ దిలీప్ రావ్, గుంటుక చంద్ర ప్రకాష్ మరియు జోన్ చైర్మన్ అల్లాడి శోభ ప్రవీణ్,రెండు క్లబ్ ల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు అయిన వనపర్తి చంద్ర మోహన్ – రమ్య, కుందారపు మహేందర్– ప్రేమలత, కొండబత్తిని కృష్ణ–రాధిక మరియు నాయకులు అడేపు మధు కమల, పోతని ప్రవీణ్ కుమార్, మంచాల జగన్, గుంటుక సురేష్, పడాల నారాయణ గౌడ్, నల్ల గంగాధర్, పిడుగు గుణాకర్ రెడ్డ, కొమ్ముల జీవన్ రెడ్డి గుంటుక మహేష్ జక్కని ధనుంజయ,పోలాస రవీందర్ కనపర్తి శ్రీనివాస్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ముక్కెర శేఖర్ మరియు పాత్రికేయ సోదరులు మరియు మహిళా క్లబ్ నాయకులు గుంటుక వందన తదితరులు పాల్గొన్నారు.

# బిసి సింహ గర్జన సన్నాహ సమావేశం హాజరైన జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్

**చిగురుమామిడి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
తెలంగాణ రాష్ట్ర స్థాయిలో బిసి సింహ గర్జన సెప్టెంబర్ 10న హైద్రాబాద్ లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా బిసి



సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆహ్వానం మేరకు హైద్రాబాద్ లో జరిగిన సన్నాహక సమావేశానికి చిగురుమామిడి జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ హాజరైయ్యారు. ఈ సమావేశానికి రాష్ట్రములోని అన్ని జిల్లాల బిసి సంఘాల నాయకులు పాల్గొన్నారు. 60 శాతమున్న బిసిలకు దామాషా పద్ధతిలో 65సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. వివిధ పార్టీలలో ఉన్న బిసి నాయకులంతా సామాజిక న్యాయం కోసం ఏకం కావాలన్నారు. బిసిల ఆత్మ గౌరవం కోసం, రాజ్యాధికారం కోసం బిసిల సింహ గర్జనను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.

# రక్షాబంధన్..యజ్ఞోపవీత ధారణకూ ఓ ప్రత్యేకత..!

శ్రావణమాసంలో అనేక పర్వదినాలు వస్తుంటాయి. శ్రావణ పూర్ణిమను భారతదేశమంతా స్థానిక సంప్ర దాయాల నేపథ్యంలో వేడుకగా నిర్వహిస్తుంటారు. నార్లీ పండగ, నూలి పున్నమి ఇలా రకరకాల పేర్లతో పిలుస్తుంటారు. భారతావనిలో శ్రావణ పౌర్ణమిని పర్వదినంగా పాటించడం వేదకాలం నుంచీ ఉంది. విష్ణుమూర్తి జన్మనక్షత్రం శ్రవణం. ఈ నక్షత్రం చంద్రునితో కూడిన మాసం కావడంతో శ్రావణమాసం అంటారు. ఈ మాసంలో వర్షాలు ఎక్కువగా కురుస్తాయి. ఆకాశం మబ్బుల తో వెండికొండలను తలపిస్తుం టుంది. పూర్వకాలం వేద అధ్యయనం శ్రావణమాసంలోనే ప్రారంభమయ్యేది. విష్యత్‌పురాణంలో రక్షాబంధన్ గురించి వివరించారు. బలి చక్రవర్తిని విష్ణుమూర్తి దేవతల కోరిక మేరకు బంధిస్తాడు. అయితే ఈ బంధం అతనికి రక్షణగా నిలుస్తుందని వరమిచ్చినట్టు తెలుస్తోంది. పాల్కురికి సోమనాధుడు ఈ పౌర్ణమిని నూలి పున్నమిగా అభివర్ణించాడు. రక్షాబంధన్ కార్యక్రమం భారతీయ సంప్ర దాయానికి తార్కాణంగా నిలుస్తుంది. సోదరులకు సోదరీమణులు ఆప్యాయతతో కట్టే రాఖీ మన సంప్రదా యాలకు అద్దం పడుతోంది. ప్రేమానురాగాలకు ఇది తార్కాణం. సోదరులకు రక్ష కట్టి తమకు రక్షగా ఉండాలని సోదరీమణులు కోరుకుం టారు. రక్షకట్టి స్వీటు తినిపించడం మనకు ఆచారంగా వస్తోంది. సోదర, సోదరీమణుల అనుబంధానికి చిహ్నంగా రాఖీ పండగ అద్దం పడుతుంది. ఇక ఇదేరోజు జంధ్యాల పున్నమి గా కూడా భావిస్తున్నారు. ఉపనయనం చేసుకున్న వారు కొత్తగా యజ్ఞోపవీతాన్నా మార్చుకోవడం ఆచారంగా వస్తోంది. నూలుతో వడికిన జంధ్యాలను ఈ రోజు ధరించడం ప్రత్యేకత. ఈ పౌర్ణమినే రక్షా పౌర్ణమి, జంధ్యాల పున్నమి, రాఖీ పూర్ణిమ, నూలు పున్నమి, నారికేళ పున్నమిగా వ్యవహరిస్తారు. కర్ణాటకలో నారికేళ పున్నమిగా పండగ నిర్వహిస్తారు. వేదాధ్యయనం చేసేవారు ఉపాకర్మ అనే పేరుతో శ్రావణ పౌర్ణమి రోజున విశేష కార్యాలను నిర్వర్తిస్తుండేవారు. వారి నియమాలలో ఒకటైన యజ్ఞోపవీత ధారణకు ఈ రోజున ప్రాధాన్యాన్ని ఇస్తుండేవారు. ఉపనయనం అనే విధి సంస్కారం దీనికి ఆధారంగా ఉండేది. యజ్ఞోపవీతాన్నే యజ్ఞ సూత్రం అని కూడా అంటారు. ఈ పౌర్ణమినాడు మహారాష్ట్ర, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో సముద్రతీర వాసులు సముద్రం దగ్గరకు వెళ్లి సముద్రుడిని పూజించి కొబ్బరికాయలను కొడతారు. అందుకే దాన్ని నార్లీ పౌర్ణమి అనిపిలుస్తారు. వేదకాలంలో ఇది సాక్షాత్తు విష్ణుశక్తి స్వరూపంగా ఉన్నట్లు తెలుస్తోంది. రక్షా బంధాన్ని ఇప్పట్లోలా సోదరి, సోదరుడికి కట్టడమనేది తొలిరోజుల్లో ఉండేది కాదు. భర్త చేతికి భార్య కట్టేది. శత్రు జయాన్ని కలిగిస్తాయన్న నమ్మకంతో ఆవాలు, అక్షతలను వేసి పొట్లం కట్టేవారు. ఆవాలు, అక్షితలను రక్షాద్రవ్యం అనేవారు. ఈ రక్షాద్రవ్యాలున్న పొట్లాన్ని ఒక పరిశుభ్రమైన వస్త్రంలో ఉంచి మూటకట్టేవారు. దాన్ని పీఠంపై ఉంచి పూజించిన తర్వాత దాన్ని పురోహితుడితో చేతికి కట్టించుకునే వారు. పూజ చేసిన ఆ పొట్లం విష్ణుశక్తికి ప్రతిరూపమని నమ్మకం. ఆరోజుల్లో రాక్షసులకు, దేవతలకు చాలాకాలం యుద్ధం జరిగింది. రోజురోజుకూ దేవతల శక్తి సన్నగిల్లడం చూసిన ఇంద్రుని భార్య శచీదేవి శ్రావణపౌర్ణమి నాడు విధివిధానంగా రక్షను రూపొందించి విష్ణుశక్తి స్వరూపమైన ఆ రక్ష మహిమను, శ్రావణ పౌర్ణమి విశేషాలను వివరించి దాన్ని ఇంద్రుడి చేతికి కట్టింది. ఆ తర్వాతే ఇంద్రుడు రాక్షసులను జయించ గలిగాడు... ఇలా ఆనాడు ఒక భార్య భర్త చేతికి రక్షా బంధాన్ని కట్టిన సందర్భం ఉంది. కాలక్రమంలో ఆవాలు, అక్షతలు వేసి పూజించి కట్టిన పొట్లం నేడు రాఖీకి మధ్యలో పువ్వుగానో, కుచ్చుగానో మారిపోయి ఉండవచ్చని చెబుతారు. తర్వాత కాలంలో ఇది అన్నకు చెల్లెలు రాఖీగా కట్టే సంప్రదాయంగా మారిపోయి ఉండవచ్చు.ఈ రోజుకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. మధు కైటభులు అనే రాక్షసులను సంహరించ డానికి హయగ్రీవునిగా మహావిష్ణువు అవతారం ఎత్తిన రోజు ఇది. వైష్ణవ పూజా విధానాలకు మూలమైన వైఖానస ఆగమానికి మూలపురుషుడు విఖనస మహర్షి జన్మించినది కూడా ఈ రోజే! అలాగే వినాయక పుత్రికగా పరిగణించే సంతోషీమాత ఆవిర్భవించిన రోజు ఇదే. తెలుగు వారికి 'జంధ్యాల పౌర్ణమి'గా కూడా ఇది ప్రసిద్ధం. వేదాధ్యయనాన్ని ప్రారంభించడానికి పవిత్రమైన రోజుగా కూడా శ్రావణ పూర్ణిమను పరిగణిస్తారు. భారతీయ సంస్కృతికి జ్ఞాన, విజ్ఞాన సంపదను అందించిన, మంత్రద్రష్టలైన సప్తఋషులను ఈ రోజున పూజించే సంప్రదాయం ఉంది.దేశమంతటా 'రక్షాబంధన పూర్ణిమ'గా శ్రావణ పూర్ణిమను జరుపుకొంటారు.'రక్ష' అంటే రక్షణ కోసం ధరించే సూత్రం. దీనికి 'తోరం' అనీ, 'తాయెత్తు' అనీ అర్థాలున్నాయి. రక్షను కుడి ముంజేతికి ధరింప జేయాలి. ఈ రక్ష మంత్రాలతో పవిత్రం చేస్తే ఎంతో శక్తి కలిగి ఉంటుందనీ, అమంగళాలను తొలగించి, విజయాలను అందిస్తుందనీ విశ్వాసం. ఇంద్రుడికి శచీదేవి కట్టిన రక్ష బలిని ఓడించేలా చేసిందని ఒక కథ ఉంది. **యేన బద్ధో బలీరాజా దానవేంద్రో మహాబలః**
తేన త్వా మభిబధ్నామి రక్షే! మాచలమాచల! – అనే మంత్ర శ్లోకాన్ని పఠిస్తూ రక్షను కట్టాలన్నది పెద్దల మాట. పౌరాణికంగానూ, చరిత్రలోనూ రక్ష ప్రభావాన్ని వివరించే ఎన్నో కథలు ఉన్నాయి. ఆధునిక కాలంలో సోదరీ సోదరుల అనురాగానికి చిహ్నవైన 'రాఖీ'గా అది రూపుదిద్దుకుంది.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## అమ్మ ఆశయం...

సభా ప్రాంగణం అంతా కోలాహలంగా ఉంది మల్లీ అనే 22 సంవత్సరాల యువతి అక్కడికి టయోటా కారులో వచ్చి దిగింది. మల్లికి స్టేజ్ పైన గోడకు పెద్దగా నిలవెత్తు ఫ్లెక్సీ మేడం సుజాత గారిది ..చూస్తూనే కళ్ళు చెమ్మగిల్లాయి. ఎర్రటి తివాచీపై మెల్లగా నడుచుకుంటూ స్టేజి పైకి ఎక్కింది అందరిని పరికించి చూసింది. అందరూ మల్లి సుజాత కోసం ఏమి చెబుతుందో అని ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. నిలువెత్తు ఫ్లెక్సీని అలా చూస్తున్నా మల్లి ఆలోచనలు గతంలోకి పరుగులు తీసాయి. 6 ఏళ్ల వయసప్పుడు మల్లీ కోయగూడెం నుండి ఆహార సంపాదనకై పల్లెకు వచ్చిన అనాథ. ఆహారం కోసం బస్ స్టేషన్ లో అడుక్కుంటున్న మల్లిని చేర బిలిచి అనాథాశ్రమంలోకి తీసుకొచ్చింది సుజాత. ఆ రోజు నుండి తన అలనా పాలనా చూస్తూ చదువు చెప్పి నేడు ఒక వైద్యాధికారిగా వృత్తిని చేపట్టేలా చేసిన మహా వ్యక్తి. ఎప్పుడు చిరునవ్వు ఆభరణంగా గల అమ్మ అలసట అనేది ఎరుగదు. తనలాంటి ఎంతోమంది అనాథలను చేరదీసి అన్నీ తానై తల్లిదండ్రులు లేని లోటును తెలియనివ్వకుండా పెంచింది. సుజాతను అందరూ అమ్మ అని పిలిచేవారు. సుజాతకు పిల్లలు లేరు. భర్త సైనికుడు పాకిస్తాన్ కాల్పుల్లో వీర మరణం చెందిన వీరుని భార్య. భర్త జ్ఞాపకాలను ప్రోదిచేసిన ఒక పెంకుటిల్లు ఆరు మామిడి చెట్లు కలిగిన ఆవరణంలో ఉంటూ ప్రభుత్వం అందించే పెన్షన్‌తో తనలాంటి ఎంతో మందికి విద్యను అందించింది. తను కొవ్వొత్తిలా కరుగుతూ ఇతరుల జీవితాల్లో వెలుగును నింపిన సాధ్వీమణి ఇలా హఠాత్తుగా కానరాని లోకానికి వెళ్లడం మల్లి మాత్రమే కాదు అక్కడున్న వారు ఎవరు జీర్ణించుకోలేకపోతున్నారు.
ఇప్పుడు అందరి మెదడుల్లో తొలుస్తున్న ఏకైక ప్రశ్న అనాథాశ్రమం నిర్వహించ బడుతుందా? లేక మూసివేస్తారా? మూసివేస్తే, అక్కడ ఉన్న అనాథల పరిస్థితి ఏమిటి? మల్లి కంట్లో నుండి రెండు కన్నీటిబొట్లు నేలరాలాయి. తదేకంగా మల్లి నే చూస్తూ..ఉన్న సభ నిర్వాహకులు మల్లి గారు మాట్లాడండి అన్న మాటతో ఇహంలోకి వచ్చిన ఆమె దృఢనిశ్చయానికి వచ్చినదై.. సభకు నమస్కారం ఈనాడు నేను ఈ స్థాయిలో మీ ముందు నిలబడడానికి కారణం అమ్మ ఆశయం చాలా గొప్పది తన జీవితాన్ని నాలాంటి అనాథల చదువు కొరకు అంకితం ఇచ్చింది ఎందరో అనాథలకు అమ్మగా వారి బ్రతుకులను మలిచింది. అన్నదానం కన్నా విద్యాదానం గొప్పది. వెలుగుతున్న కొవ్వొత్తే మరిన్ని కొవ్వొత్తులను వెలిగించ గలదు. అమ్మ ఆశయం వమ్ము కానివ్వను. ఈ ఆశ్రమం బాధ్యతలు నేను తీసుకుంటున్నాను.అనడంతో చప్పట్లతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అమ్మ చిరునవ్వు తో మల్లిని దీవించిన చల్లని చేతిస్పర్శ కలిగిన భావన కలిగింది మల్లికి.

**సీ.హేమలత – పుంగనూరు**

## ఆత్మవిశ్వాసంతో ముసుగు తొలగింది..!

జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదురయినప్పుడు అనుకూలంగా మార్చుకోడానికి ధైర్యంగా ముందుకు అడుగు వేయాలి. ప్రార్థన చేసింది అదే. బాల్యం నుంచి బొల్లి సమస్యతో బాధపడుతూ ముఖాన్ని కొన్నేళ్లపాటు ముసుగులో దాచుకుంది. ఆత్మవిశ్వాసంతో తీసుకున్న నిర్ణయంతో మచ్చలున్న ముఖానికే మెరుగులు దిద్దుకుంది. హేళన చేసిన వారి నోటికి తాళం వేసి మనసుకు అయిన గాయాలను తొలగించుకుంటోంది. ఒకప్పుడు సన్నగా, నాజుగ్గా, అందంగా ఉన్న వాళ్లు, ఏ లోపం లేని వాళ్లే మోడలింగ్ రంగానికి వచ్చే వారు. కాని గత కొంత కాలం నుంచి ఈ రంగంలో కూడా మార్పులు వస్తున్నాయి. యాసిడ్ దాడి బాధితులు, లింగవివక్ష గురయిన వాళ్లు, బిడ్డతల్లులు కూడా ఈ రంగంలో పాల్గొని తమ ఆత్మవిశ్వాసాన్ని నిరూపించుకుంటున్నారు. వాళ్లలో బెంగుళూరుకు చెందిన ప్రార్థన కూడా చేరారు. తన ముఖం మొత్తం బొల్లి మచ్చలు. అయినా బాధపడకుండా ఆ మచ్చలతోనే తనదైన స్టైల్‌లో తన ముఖాన్ని తీర్చిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నారు. 'నాకు పదకొండేళ్ల వయస్సులో ముఖానికి అక్కడక్కడ తెల్లని మచ్చలు వచ్చాయి. మొదట వాటిని పెద్దగా పట్టించుకోలేదు. రోజురోజూకి వాటి పరిమాణం పెరుగుతూ వచ్చింది. డెర్మటాలజిస్టు దగ్గరకు వెళ్లాం. 'ఇది పిల్లల్లో చాలా సాధారణమైన అంశమని, నులిపురుగల వల్లే ఇలా వచ్చి ఉండొచ్చు' అని, మందులు ఇచ్చారు. వాటిని ఎన్ని రోజులు మింగినా లాభం లేకుండా పోయింది. పరిస్థితి మరింత తీవ్రం అయింది. మచ్చలు పెద్దవి అయ్యి, నా ముఖాన్ని నేనే చూసుకోలేకపోయాను. ఆ మచ్చలు తగ్గాలని ఇతర చికిత్సలు కూడా తీసుకున్నాను. అయినా తగ్గలేదు. దాంతో క్లాసులో తోటి పిల్లలు నావైపు విచిత్రంగా చూడసాగారు. ఆ మచ్చలు కనబడకుండా మందపాటి మేకప్ వేసుకుని కొన్ని నెలలు స్కూలుకు వెళ్లాను. ఎన్ని రోజులైనా మచ్చలు తగ్గకపోవడంతో మరొక చర్మవ్యాధి నిపుణుని సంప్రదించాం. వారు చర్మ పరీక్షలు చేసి, బొల్లి (ల్యూకోడెర్మా) వ్యాధి అని నిర్ధారించారు. చర్మానికి ప్రమాదం కలిగించే మేకప్ వేయొద్దని చెప్పి, ట్యాబ్లెట్లు ఇచ్చారు. ఎనిమిది సంవత్సరాల పాటు ఆ మందులు వాడాను.

**పెళ్లి అవ్వడం కష్టమన్నారు...** రోజూ వారీ పనుల కోసం దుకాణానికి, బజారుకు, స్కూలుకు వెళ్లినప్పుడు నా ముఖాన్ని స్కార్ఫ్‌తో కప్పుకుని వెళ్లాను. దానికి స్కూలు యాజమాన్యం ఒప్పుకోలేదు. అమ్మనాన్నలు సంతకం చేసి ఇచ్చిన లెటర్ ఆధారంగా నన్ను స్కూల్లో



స్కార్ఫ్‌తో అనుమతించారు. భయంభయంగానే స్కూల్‌డేస్ గడిచాయి. తెలియని వాళ్లు, స్నేహితులు, ఉపాధ్యాయులు, టీచర్లు, బంధువులు అందరూ నన్ను వింతగా చూసేవారు. స్కూల్లో నన్ను 'ముసుగు అమ్మాయి' అని పిలిచేవారు. నా ముఖానికి ఏం అయ్యిందో చూపించాలని అడుగుతుండేవారు. ఒక్కోసారి స్కార్ఫ్ తీసి మరీ చూసేవారు. జాలిగా చూసేవారు. భవిష్యత్తులో పెళ్లి చేసుకునేందుకు ఎవరూ ముందుకు రారని ఆట పట్టించేవారు. అప్పుడు నా మనసు ఎంతో వేదనకు గురయ్యేది. నాలో నేను కుమిలిపోయాను. మా అమ్మనాన్నలు కూడా నన్ను చూసి చాలా బాధపడ్డారు. కాని వారు ధైర్యం తెచ్చుకుని నన్ను మంచిగా చదవమని ప్రోత్సహించేవారు.

ఇంటర్ పరీక్షలు జరుగుతున్న సమయంలో తీవ్రమైన కడుపు నొప్పి. ఫెలోపియన్ ట్యూబ్‌లో అండాశయ తిత్తి ఉన్నట్లు తెలిసింది. పరీక్షలు రాయలేక పోయాను. పరిస్థితి విషమించ దంతో అత్యవసర లాపరో స్కోపీ ద్వారా వైద్యులు శస్త్రచికిత్స చేశారు. దాంతో మూడు నెలలు బెడ్‌రెస్ట్‌లో ఉన్నాను. ఒక ఏడాది చదువు ఆగిపోయింది. అయినా నిరుత్సాహ పడకుండా ఇంట్లోనే ఉండి పై తరగతుల పుస్తకాలు చదివాను.

**ఆత్మవిశ్వాసంతో ముసుగు తొలగింది!**

**అలా మోడలింగ్‌లోకి..**

వైద్యం కోసం తరచూ హాస్పటల్‌కు వెళ్లి, వస్తూ ఉండేదాన్ని. ఆ క్రమంలో ముసుగు వేసుకునేదాన్ని కాదు. వైద్యులు, సిబ్బంది కూడా నన్ను నిరంతరం పాజిటివ్ థింకింగ్‌లో ఉండమని కౌన్సిలింగ్ ఇచ్చారు. పదిరోజుల పాటు ప్రేమతో శ్రద్ధగా చూసుకున్నారు. అక్కడే నాలో ఆత్మవిశ్వాసానికి బీజం ఏర్పడింది. వారి ఇచ్చిన ప్రోత్సాహంతో ముఖానికి ఏ ముసుగు వేసుకోకుండా బయటకు వచ్చాను.

## ప్రథమ స్వాతంత్ర్య సమర చారిత్రక నేపథ్యం...
## ఆగస్టు 31... బ్రిటిష్ సైన్యానికి ఢిల్లీ వశమైన దినం

ఆధునిక భారతదేశ చరిత్రలో బ్రిటిష్ వలస పాలన, విధానాలకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప చారిత్రక సంఘటనే 1857 సిపాయిల తిరుగుబాటు బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీ... బెంగాలు నవాబు, ఆయన ఫ్రెంచి మిత్రుల కూటమికి 1757 జూన్ 23న ప్లాసీ నిర్ణయాత్మక యుద్ధం జరగగా, తర్వాత వందేళ్లకు ఈ తిరుగు బాటు చోటు చేసుకుంది. దీనినే ప్రథమ భారత స్వాతంత్ర్య సంగ్రామం సిపాయిల పితూరి విప్లవోద్యమంగా చరిత్రకారులు అభివర్ణించారు. వీరసావర్కర్ తాను రచించిన గ్రంథం ఇండియన్ వార్ ఆఫ్ ఇండిపెండెన్స్ లో సిపాయిల తిరుగుబాటు ప్రథమ స్వాతంత్ర్య సమరమని పేర్కొనడం జరిగింది. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, మే 11న సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించడం, ఈ క్రమంలో తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్–కీ–సరై లో జరిగిన యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రోలి తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది. తిరుగు బాటుకు ముఖ్య కారణ నేపథ్యాన్ని పరిశీలిస్తే...1856 డిసెంబరులో బ్రిటిష్ పాలకులు రాయల్ ఎన్ఫీల్డ్ (పి/53 లీ ఏన్ఫీల్డ్ రైఫిల్ 557 కాలిబర్) తుపాకీని ప్రవేశ పెట్టారు. దానికి వాడే తూటాల చివరి భాగాన్ని నోటితో కొరికి ఉపయోగించాల్సి ఉండేది. ఈ తుటాల చివర ఆవు పంది కొవ్వు పూసినట్లు వదంతులు వ్యాపించాయి. ఆవు హిందువులకు పవిత్రం, పంది ముస్లింలకు నిషేధం. కాబట్టి తూటాలను కొరకడాన్ని భారతీయ సిపాయిలు నిరాకరించారు. ఈ కొత్తరకం తుపాకులు ఇంగ్లండ్ లో ఆయుధ ఫ్యాక్టరీలో తయారయ్యేవి. ఇది హిందూ, ముస్లిం సైనికులను క్రైస్తవులుగా మార్చడానికి పన్నిన కుట్రగా భావించిన సిపాయిలు తిరుగుబాటుకు పూనుకున్నారు. అయితే బ్రిటీష్ వారు ఆ తూటాలను మార్చామనీ, కొవ్వులను తేనె పట్టునుండి లేదా నూనె గింజల నుండి సొంతంగా తయారు చేసుకోవటాన్ని ప్రోత్సహించామని చెప్పినప్పటికీ అవి సిపాయిలకు నమ్మకాన్ని కలిగించలేక పోయాయి. 1857 మార్చినెలలో 34వ దేశీయ పదాతి దళానికి చెందిన మంగళ్ పాండే అనే సైనికుడు బ్రిటిష్ సార్జంట్ మీద దాడిచేసి ఆయన సహాయకుని గాయ పరచాడు. జనరల్ హెన్రీ మంగళ్ పాండేను మతపిచ్చి పట్టినవాడిగా భావించి, మంగళ్ పాండేను బంధించమని జమేదార్ని ఆజ్ఞాపించటం, జమేదార్, హెన్రీ ఆజ్ఞను తిరస్కరించటంతో తిరుగుబాటు ప్రారంభానికి అంకురార్పణ జరిగింది. బ్రిటీష్ వారు మంగళ్ పాండేను, జమేదారును ఏప్రిల్ 8న ఉరితీసి, దళం మొత్తాన్నీ విధులనుండి బహిష్కరించారు. మే 10న 11వ, 20వ అశ్వదళం సమావేశమై అధికారులను ధిక్కరించి 3వ పటాలాన్ని విడిపించారు. మే 11న ఇతర భారతీయులతో కలసి సిపాయిలు ఢిల్లీ చేరుకొని చివరి మొగలు చక్రవర్తి బహదూర్ షా నివాసమైన ఎర్రకోటని ఆక్రమించి చక్రవర్తిని ఢిల్లీసుల్తాన్ గా తిరిగి అధికారాన్ని స్వీకరించాల్సిందిగా వత్తిడి చేసారు. బహదూర్ షా తొలుత అంగీకరించక పోయినా, తరువాత ఒప్పుకొని తిరుగు బాటుకు నాయకత్వాన్ని వహించాడు. 1857 మే 10న మీరట్లోని బెంగాల్ అశ్విక దళంలో కొందరు సైనికులు ఢిల్లీ వైపు రావడంతో ప్రారంభమైన తిరుగుబాటు, వేగంగా ఉత్తర భారతం మొత్తానికి నిస్తరించింది. మీరట్, ఝాన్సీ, కాన్పూర్, లక్నోలు తిరుగుబాటు తలెత్తిన ముఖ్య ప్రాంతాలు. బ్రిటిష్ వారు మొదట వేగంగా స్పందించనప్పటకీ, తరువాత తీవ్రమైన బల ప్రయోగంతో తిరుగు బాటుని అణచి వేసేందుకు యత్నించారు. వారు క్రిమియన్ యుద్ధంలో పాల్గొన్న పటాలాలనీ, చైనా వెళ్ళేందుకు బయలు దేరిన ఐరోపా పటాలాలని తిరుగు బాటును అణచి వేసేందుకు వినియోగించారు. తిరుగుబాటు దారుల ప్రధాన సైన్యానికి, బ్రిటిష్ వారికీ ఢిల్లీకి దగ్గరలోని బద్–కీ–సరై లో యుద్ధం జరిగింది. ఈ యుద్ధంలో బ్రిటిష్ సైనికులు మొదట తిరుగుబాటు దారులను ఢిల్లీకి పారద్రో తరువాత ఢిల్లీని ఆక్రమించారు. ఢిల్లీ ఆక్రమణ జూలై 1న ప్రారంభమై ఆగస్టు 31 న పూర్తయింది ఒకవారం పాటు అడుగడుగునా వీధిపోరాటం జరిగింది. అయితే తిరుగుబాటు దారుల మీద బ్రిటీష్ వారు విజయం సాధించి నగరాన్ని తిరిగి ఆక్రమించారు. 1857 మే 10 న మీరట్‌లో సిపాయిలతో మొదలైన తిరుగుబాటు, ఉత్తర గంగా మైదానంలోను, మధ్య భారతంలోనూ పౌర తిరుగు బాటుగా మారి. తూర్పు భారత దేశంలో కూడా తిరుగుబాటు విస్తరించి, ఆయా ప్రాంతాల్లో బ్రిటిషు వారి అధికారాన్ని పెద్ద ఎత్తున సవాలు చేసి,1858 జూన్ 20 న తిరుగుబాటు దార్లను ఓడించడంతో పూర్తయింది. అలా ఉత్తర, మధ్య భారతదేశంలో బ్రిటిషు ఈస్ట్ ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా జరిగిన మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధం వైఫల్యంతో ముగిసింది.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494

## ప్రతీ పనీ ఓ అనుభవమే..!

భగవంతుడి కొరకు పని చేయడం అనగా దేహంతో దైవాన్ని ప్రార్థించడమే అంటారు శ్రీమాత. ఏ పని చేయని యెడల జీవితం నిస్సారంగా ఉం టుంది. కర్మ చేయకుండా, ధ్యానంలోనూ, జపంలోనూ ఉండి, ముక్కు మూసుకుని కూర్చుంటే ఏవిధమైన అనుభవము పొందలేము. జీవితము అనేది అనుభవానికి ఒక క్షేత్రముగా ఉంటుంది. మనము చేసే ప్రతి పని, కదలి కలన్నియూ, ప్రతి భావన ఒక అనుభవం కాగలదు. అందు వలన ఏదో వ్యాపకం పెట్టుకుని పనిచేస్తూ ఉంటే, అనేక అనుభవాల వలన, పరిస్థితుల వలన, ఇతరులతో సంబం ధం వలన సాధనలో మనం ఎంతవరకు పురోగించామో తెలియును. శ్రీ అరవిందాశ్రమంలో ప్రతివారూ పనిచేస్తారు. అయి తే వారికి ఏవిధమైన వేతనాలు వుండవు. ప్రతి ఒక్కరూ పరిపూర్ణత కోసం ఆకాంక్షించడమే నిజమైన ఆధ్యాత్మిక అం టారు అమ్మ. ఏ పని చేస్తున్నాం, ఎంత పనిచేసారు అనేది ముఖ్యం కాదు. అంతరంగంలో ఏ భావంతో, ఏ చైతన్యం తో చేసార నేదే ముఖ్యం. గొప్ప పని, హీనమైన పని అనే తార తమ్యా లు లేకుండా కర్మలు నిర్వహిస్తారు. భగవంతుడి దృష్టిలో అన్ని పనులు సమానమే. కవి త్వం చెప్పడం గొప్పది అని, వంట చెయ్యడం తక్కువ రక మైన పని అని భావించకుండా మన చర్యలన్నింటినీ భగవ దర్పణగా చేసినప్పుడు, అన్నిటికీ సమానమైన ప్రాము ఖ్యత లభించును. గృహమును శుభ్రం చేసే సాధారణ ప్రక్రియను కూడా, పరిపూర్ణత, పురోగమనం సాధించాలనే దృష్టితో చేసినప్పు డు, అదే మనను ఉన్నత చైతన్యమునకు కొనిపోగలదు. ఇక ఉన్నతమైన పనులుగా భావించే, సాహిత్యము, పరిశోధనలు, కళలు మున్నగు వాటిని కీర్తి కోసంగానీ, స్వాభిమానం, సంతృప్తి కోసంగానీ లేదా ఏదో వస్తువును పొందాలనీ అనుకున్నప్పుడు తిరోగమనమే అవుతుంది. అందులో పురోగమనం అనేది అసలు ఉండదు.అందువలన కర్మలను అంతరంగ వైఖరిపై ఆధారపడి చేయాలి. అప్పుడు శ్రీ మాతనే మన ద్వారా పని చేస్తుం దనే అవగాహన మనకు ఏర్పడును. ఏమి చేస్తున్నా అది అమ్మ పనే కాని మన సొంతం కాదు అనేది సత్యం.శ్రీమాత ఉన్మీలనమై ఉన్నప్పుడు, మనము ధ్యానము చేయకపోయినా, పని ద్వారానే మనకు కావలసినది అందు తూనే ఉంటుంది. అహంకారంతో, స్వార్థపూరితమైన వ్యక్తి త్వంతో చేసే పనిని మన సొంతం అనుకుంటేనే సమస్యలు చుట్టుముడతాయి. అందుచేత ఎవరైనా పనిని తమదని చెప్పడం మానేస్తే పెద్ద చిక్కుముడి విడిపోతుంది అంటారు అమ్మ. మంచి భావాలతో నిష్కామ కర్మ చేస్తున్నప్పుడు, సహజంగానే కష్టాలు, సమస్యలు, ఆటంకాలు అధికంగా ఉంటాయి. వాటిని దివ్యమాత సహాయంతో, దృఢమైన సంకల్ప బలంతో, సమదృష్టితో వాటిని ఎదుర్కోవల యును. అప్పుడే అత్యద్భుతమైన ఫలితములను పొంద వచ్చును. పని చేసేటపుడు బయట ఏవో ఆటంకములు కలుగుతూ ఉంటే, దృష్టిని బాహ్యము నుండి మన లోపలికి మరలించిన అటువంటి ఇబ్బంది, అలజడి మనలోనూ చూస్తాము. అంతరంగంలో మార్పు చేసుకుంటే బాహ్యం లోని పరిస్థితులన్నియు చక్కబడతాయి.

ప్రజా మంటలు

రచయితలకు మనవి

సామాజిక, రాజకీయ అంశాలపై విశ్లేషణాత్మక రచనలు ఆహ్వానిస్తున్నాం. జయంతి, వర్ధంతి ల రచనలకు పంపకండి. సామాజిక దృక్పథంతో, శాస్త్రీయ, తార్కిక దృష్టితో రాసిన రచనలకు ప్రాధాన్యత. మీ రచనలను వర్డ్ యూనీకోడ్, పేజ్ మేకర్ అను 7.0 ఫైల్‌లలో 350 నుండి 400 లపదాలకు మించకుండా ఈమెయిల్ : prajamantalu@gmail.com కు పంపండి.

ఎడిటర్.

## చిగురుమామిడి తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ షారుఖ్ నియామకం



**చిగురుమామిడి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, కరీంనగర్ పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ ఆదేశాలతో చిగురుమామిడి మండల ప్రధాన కార్యదర్శి గా మహమ్మద్ షారుఖ్ ను నియమిస్తున్నట్లు పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ బత్తుల శ్రీనివాస్ నియామక పత్రాన్ని అందజేచేశారు. ప్రధాన కార్యదర్శి గా నియమితులైన మహమ్మద్ షారుఖ్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసి విధంగా పని చేస్తానని, ఆయన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## విశ్వ శాంతి హైస్కూల్లో రక్షాబంధన్ వేడుకలు



**కోరుట్ల ఆగస్ట్ 29(ప్రజామంటలు):**
కోరుట్ల పట్టణంలోని బురుజు వద్దగల విశ్వ శాంతి హై స్కూల్లో రక్షా బందన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బ్రహ్మన్న గారి శంకర్ శర్మ మాట్లాడుతూ రక్షా అంటే కాపాడేది అర్థం అని కావున విద్యార్థులు అందరూ అన్న తమ్ముల వలె కలసి మెలసి ఉండాలని అన్నారు. నీకు నేను రక్షా నేను నీకు రక్షా అంటూ విద్యార్థులు ఒకరికొకరు రక్ష కట్టుకొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియం లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమం లో పాల్గొని బహుమతులు పొందిన పాలెపు శ్రీహిత, బ్రహ్మన్న గారి సాయి అనఘ, ఎం శ్రీకృతి కి సన్మానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ చీటీ సత్యం రావు మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో స్టేజి భయం లేకుండా వారు నృత్య ప్రదర్శన ఇచ్చినందుకు వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ వెంకటేశ్వర దేవాలయ అధ్యక్షులు కటుకం రాజేష్, బ్రహ్మన్న గారి అరుణ్ శర్మ, ఉపద్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఛలో సూర్యాపేట ముట్టడి బిఎస్పి నాయకుల ముందస్తు అరెస్టు



**జనగామ ఆగస్టు 30 (ప్రజామంటలు):**
ఛలో సూర్యాపేట ముట్టడి కార్యక్రమానికి సమాయత్తం అవుతున్న బిఎస్పీ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి డా తాళ్ళపల్లి వెంకటస్వామి, మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్ గారిని స్టేషన్ ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో ముందస్తుగా ఉదయం అరెస్టు చేశారు. ఈ అక్రమ అరెస్టులపై నియోజక వర్గ ఇంచార్జి డా.తాళ్లపల్లి వెంకటస్వామి మాట్లాడుతూ ఈ అరెస్టులను పూర్తిగా ఖండిస్తున్నామన్నారు. ఇది పిరికిపందల చర్యగా పేర్కొన్నారు. తొమ్మిదేళ్లు మంత్రి జగదీష్ రెడ్డి తో కలిసి తిరిగిన జానయ్య యాదవపై లేని కేసులు బహుజన్ సమాజ్ పార్టీలో చేరిన తర్వాత రాత్రికి రాత్రే ఒకటే రోజులు 76 కేసులు పెట్టడం ఇంత పిరికిపందనైనా ఈ ప్రభుత్వాన్ని 9 ఏండ్లు ఈ ప్రజలు ఎలా భరించారు అని, ప్రజలకు మంత్రి జగదీష్ రెడ్డి పైన, పోలీసు వ్యవస్థ పైన ప్రభుత్వం పైన నమ్మకం పోయిందని తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ కార్యకర్తలపై వేధింపుల గురిచేసిన అక్రమ కేసులు పెట్టిన భయభ్రాంతులకు గురిచేసిన ఈ బహుజన ఉద్యమం ఆగదని తెలిపారు. బహుజనులు తాటాకు సప్పులకు భయపడనని పోలీసుల నుండి వచ్చే తూటాకు సైతం ఎదురులే దీరులమని , బహుజన రాజ్యమే అంతిమ లక్ష్యంగా బహుజన సైనికులుగా బహుజన రాజ్య స్థాపన జరిగే వరకూ ఈ యుద్ధం కొనసాగుతుంటదని తెలిపారు.

## కోరుట్లలో మూడో రోజు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించిన జువ్వాడి నర్సింగ్ రావు



**కోరుట్ల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు ఆధ్వర్యంలో మూడో రోజు గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమాని కోరుట్ల పట్టణంలో నంది విగ్రహం నుండి మార్కెట్ మీదగా కొనసాగింది ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగ్ రావు, జువ్వాడి కృష్ణ రావు లు మాట్లాడుతూ.... గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం వల్ల ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అరాచక పాలన నడుస్తోంది వారి పాలనకు త్వరలోనే స్వస్తి చెప్తామని అన్నారు. కేసీఆర్ మొదలు పెట్టిన దళిత బంధు కార్యక్రమం వల్ల ఈ రోజు గ్రామాల్లో దళిత కుటుంబాల మధ్య చిచ్చు రేపుతున్నరు అని అన్నారు. మా నియోజకవర్గ%శీ%లో గ్రామంలో దళిత బంధు కోసం గొడవలు అవుతున్నాయి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే దళితులకు .పేద ప్రజలకు అండగా వుండే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల వారికి న్యాయం జరుగుతుందని అన్నారు. గడప గడపకు తిరిగిన జువ్వాడి నర్సింగ్ రావు మహిళలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 రూపాయలకు సిలిండర్. ఇంట్లో ఇద్దరు ఉంటే 5000 రూపాయలు. ఒక్కరు ఉంటే 4000 రూపాయల పెన్షన్లు ఇస్తామని ఏ పార్టీ గెలిచిన పెన్షన్లు పోవు అని మహిళకు వివరించారు. కెసిఆర్ పాలన లో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం లేదు. ఉచిత ఎరువులు పంపిణీ చేస్తా అని గారడి మాటలు చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ని ఈ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్తారు అని అన్నారు.కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహిస్తున్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు చేసిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మాజీ మంత్రి వర్యులు పెద్దలు జువ్వాడి రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి ఏ ఇప్పటికి కనిపిస్తోంది అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా పేదలకు ఇందిరమ్మ ఇల్లు 4000 పైగా ఇచ్చింది మరి మీ బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చినక 80 ఇండ్లు మాత్రమే ఇచ్చారని అని అన్నారు.నియోజకవర్గ%శీ% లో ఎక్కడ చూసిన పేదలకు డబుల్ బెడ్ రూమ్ లు అందలేవు ఎమ్మెల్యే దగ్గర పనిచేసే వ్యక్తులకె పథకాల ను వర్తిపజేస్తున్నారు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు అన్నారు.కేసీఆర్ ఇచ్చిన హామీలు అన్ని తుంగలో తొక్కి పెట్టారు అని అన్నారు . కేసీఆర్ ప్రభుత్వం ఇప్పుడు హైదరాబాద్ లోని ప్రభుత్వ భూములను అమ్ముతున్నాడు కానీ కేసీఆర్ కి మళ్ళీ అధికారం ఇస్తే రాష్ట్రని అమ్ముతాడు అని అన్నారు .రాబోయే ఎన్నికల్లో ప్రజలు అందరు కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో ఓటు వేయాలని కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్. కోరుట్ల మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్ కిసాన్ సెల్ పట్టణ అధ్యక్షులు అమరేందర్ .బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ అల్లూరి మహేందర్ రెడ్డి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నయీమ్, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మేకల నర్సయ్య, కోరుట్ల పట్టణ సహాయ కార్యదర్శి ఎంభేరి సత్యనారాయణ. కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ ఖయ్యుమ్ భాయ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి లింగ రెడ్డి.బాపురెడ్డి. కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి. కోరుట్ల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రిజ్వాన్,కోరుట్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పన్నాల అంజిరెడ్డి, ముజిబిత్ హమీద్ లక్ష్మీనారాయణ ఇంతియాజ్ రాజు, మెట్పల్లి మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, శ్రీను భాస్కర్ లక్ష్మణ్ కోట గంగాధర్ నర్సక్క తదితరులు పాల్గొన్నారు.

## చలో ఇందిరా పార్క్ ధర్నా విజయవంతం చేయండి

**కోరుట్ల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పిసి) సెప్టెంబర్ 1 న తలపెట్టిన రాష్ట్ర స్థాయి మహాధర్నా ను విజయవంతం చేయాలని కొమురం కోరుట్ల మండల కేంద్రంలోని మానవ వనరుల కేంద్రం లో గోడ ప్రతుల ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలపై ప్రభుత్వం చిన్న చూపు చూస్తూ అనేక సమస్యలను పెండింగ్ లో ఉంచడం సరి కాదని, ఉద్యోగ ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సిపిఎస్)విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. జులై నెలలో నూతన వేతన సవరణ కమిటీ (పిఆర్‌సి) కమిటీ వేయాల్సి ఉండగా ఇదిగో అదిగో అంటూ వాయిదా వేయడం సరికాదని. వెంటనే వేతన సవరణ కమిషన్ (పిఆర్‌సి) ను నియమించి ఐఆర్ (ఇంటరిం రిలీఫ్) ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. పి ఆర్ సి కమిటీ వేయాలి. జులై 1 నుండి మధ్యంతర భృతి మంజూరు చేయాలి. నూతన జాతీయ విద్యా విధానం రద్దు చేయాలి.ఆదాయ పన్ను మినహాయింపు పరిమితిని 8 లక్షలకు, పొదుపు మొత్తాలపై రాయితీని 3 లక్షలకు పెంచాలి.ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు చేపట్టాలి. గురుకుల, మోడల్ , కేజీబీవీ ఉద్యోగ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులు మెడికల్ రీయంబర్స్మెంట్ సదుపాయం కల్పించాలి. జీవో 317 కారణంగా స్థానికతను కోల్పోయిన ఉపాధ్యాయుల సొంత జిల్లాలకు బదిలీ చేయాలి. బ్లాక్ చేసిన 13 జిల్లాల భార్యాభర్తల బదిలీలు నిర్వహించాలి.



నెల మొదటి తేదీన జీతాలు, పెన్షన్లు చెల్లించాలి. పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సప్లిమెంటరీ బిల్లులకి నగదు చెల్లించాలి.పర్యవేక్షణ అధికారుల ఖాళీలను పదోన్నతులు ద్వారా రెగ్యులర్ నియామకాలు చేపట్టాలి.గురుకుల ఉపాధ్యాయులకు పారిటీ స్కేల్స్ అమలు చేయాలి. మోడల్ స్కూల్ ఉపాధ్యాయ కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలి. గత పిఆర్సి సిఫారసు చేసిన పెండింగ్లో ఉన్న అన్ని ఉత్తర్వులు విడుదల చేయాలి. ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు ఆన్ డ్యూటీ పై ఉన్నత సదులు చదువుటకు తదుపరి పదోన్నతితో నిమిత్తం లేకుండా అనుమతి ఇవ్వాలి. గురుకుల, కేజీబీవీ, యుఆర్ఎస్, సమగ్ర శిక్ష కాంటాక్ట్ ఉద్యోగులకు బేసిక్ పే ఇవ్వాలి. వారి సర్వీసులు రెగ్యులరైస్ చేయాలి. అన్ని పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులను, బోధనేతర పోస్టులను నియమించాలి. ఈ కార్యక్రమంలో సత్య ప్రకాష్, అంబటి భూమేశ్వర్, పులికంత శేశిదర్, సిరిపురం శ్రీనివాస్,మోహన్ ప్రసాద్, లక్ష్మీ నర్సయ్య, రాజేశ్వర రెడ్డి, రాజయ్య, ఎం.డి. లతీఫ్, ఎక్కల్ దేవి రవీందర్ శ్యామకూర శ్రీనివాస్, ఒజ్జ శ్రీనివాస్, కొండ్రా అనిల్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## భాజపా లో చేరిన డాక్టర్ చెన్నమనేని వికాస్, డాక్టర్ దీప



**హైదరాబాదు ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
వేములవాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో సర్వతోముఖాభివృద్ధి కొరకు సబ్కా సాత్ డాక్టర్ వికాస్ అన్న నినాదం తో వేములవాడ నియోజకవర్గ ప్రజలు, భారతీయ జనతా పార్టీ శ్రేణులతో కలిసి భారీ కాన్వాయితొ హైదరాబాద్ వెళ్లి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం హైదరాబాదులో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ఆధ్వర్యంలో డాక్టర్ చెన్నమనేని వికాస్, డాక్టర్ దీపా దంపతులు కాషాయ కండువా కప్పుకున్నారు. డాక్టర్ వికాస్ మాట్లాడుతూ" బిజెపిలో చేరినందుకు నాకు ఎంతో సంతోషంగా ఉంది అన్నారు. నాకు భారతీయ జనతా పార్టీ కి అవినాభావ సంబంధం ఉంది అన్నారు. సంఘ పరివార్ క్షత్ర చాయలోనే పుట్టి పెరిగాను అన్నారు. నా చిన్న తనంలోనే బిజెపి అతిరథ మహారతులను చాల దగ్గర నుండి చూడడం వారి నీడ నాపై ఉందన్నారు. రాష్ట్ర అతిరథ మహారతుల ఆధ్వర్యంలో బిజెపి లో చేరడం ఎంతో గర్వకారణం అన్నారు. తప్పకుండా రాబోయే రోజుల్లో నా బాధ్యత బాగా నిర్వర్తిస్తానన్నారు. రాబోయే రోజుల్లో సబ్కా సాత్ సబ్కా వికాస్ అనే స్ఫూర్తితో, మోడీ నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్ రెడ్డి, ఓ బి సి మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు సత్యనారాయణ, వేములవాడ నియోజకవర్గ అన్ని మండలలా బిజెపి అధ్యక్షులు, కౌన్సిలర్లు, సర్పంచ్లు, ఉప సర్పంచ్లు ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్లు, మాజీ జడ్పిటిసిలు, వేములవాడ నియోజకవర్గ బిజెపి శ్రేణులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు, యువకులను మోసం చేస్తున్న కేసీఆర్ సర్కారు

### కనీసం సకాలంలో స్కాలర్ షిప్ లు ఇవ్వడం లేదు రాజీవ్ గాంధీ మెరిట్ స్కాలర్ షిప్ ల పంపిణీ : టీపీసీసీ జనరల్ సెక్రటరీ డా.కోట నీలిమ



**సనత్ నగర్ ఆగస్ట్ 30 ( ప్రజామంటలు):**
విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ప్రోత్సాహకంగా వారికి స్కాలర్ షిప్ లను ఇస్తున్నట్లు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ అన్నారు. ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో సనత్ నగర్ నియోజకవర్గంలోని వివిధ కళాశాలలో చదువుతూ.. ఆర్థికంగా వెనుకబడి చదువుల్లో ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను గుర్తించి వారికి రాజీవ్ గాంధీ మెరిట్ స్కాలర్ షిప్ లను అందజేశారు. సనత్ నగర్ నియోజకవర్గంలోని వివిధ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించి అందులో టాప్ లో నిలిచిన వందమందిని ఎంపిక చేశారు. అమీర్ పేట డివిజన్ లోని కేకే ఫంక్షన్ హాల్ లో ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుందన్ యాదవ్, సనత్ నగర్ ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు ఎన్ సుశాంత్, నాయకులు ప్రవీణ్, విజయ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు డాక్టర్ కోట నీలిమ సమాధానాలు ఇచ్చారు. ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ కేసీఆర్ పాలనలో యువకులు విద్యార్థులు నిరాశ నిస్పృహలో కూరుకుపోయారని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే వారికి ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. గత తొమ్మిది ఏళ్లలో ప్రభుత్వం విద్యార్థులను నిరుద్యోగులను పూర్తిగా విస్మరించిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులకు సకాలంలో ఫీజు బకాయిలు ప్రభుత్వం నుంచి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సనత్ నగర్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'ది లీడ్ ఎస్ఆర్కే స్కూల్' లో ముందస్తు రాఖీ వేడుకలు



**భీమదేవరపల్లి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
ములుకనూర్ గ్రామంలోని 'ది లీడ్ ఎస్ఆర్కే స్కూల్' లో రాఖీ వేడుకలు, టీచర్ల సహకారంతో చిన్నారులు స్పెషల్ రాఖీని తయారు చేశారు. స్కూల్లో చార్టుపై చంద్రయాన్ – 3 విజయవంతం కావడంతో భూమి చంద్రునికి రాఖీ కట్టి "చందమామ – మన మేన మామ" అంటూ రాఖీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు ఒకరికొకరు రాఖీలు కడుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ప్రిన్సిపల్ కాశిరెడ్డి ఆదిరెడ్డి మాట్లాడుతూ, రాఖీ పండుగ ముఖ్య ఉద్దేశ్యము అన్నా చెల్లెళ్ళ మధ్య ఆత్మీయ అనురాగాలు కలగలిపి, కుల, మతాలకతీతంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిత, శ్రీవిద్య, శ్వేత, మానస, కృష్ణ, అభిలాష్, రవళి, స్వాతి, పద్మ, ఉమా మహేశ్వరి, సంధ్య, రక్షిత, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూర్ ఎమ్మెల్యే పై చర్య తీసుకోండి

### - పోలీసులకు కాంగ్రెస్ నేతల ఫిర్యాదు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 30 ( ప్రజామంటలు):**
నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని సికింద్రాబాద్ కాంగ్రెస్ నాయకులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఇటీవల నాగర్ కర్నూల్ నియోజకవర్గం లో జరిగిన పబ్లిక్ మీటింగ్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సికింద్రాబాద్ అడ్డగుట్ట డివిజన్ తుకారం గేట్ పోలీస్ స్టేషన్ లో యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనంత కృష్ణారావు ఆధ్వర్యంలో అడ్మిన్ సబ్ ఇన్స్పెక్టర్ దయాకర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో అడ్డగుట్ట డివిజన్ అధ్యక్షులు గంట రాజు సాగర్, హైదరాబాద్ ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ భూపతి హరి, లీగల్ నవీన్, యువ నాయకులు సాయి చందర్ పాల్గొన్నారు.

## విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో ముందస్తు రాఖీ వేడుకలు



**హుజురాబాద్ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
హుజురాబాద్ పట్టణంలోని విజ్ఞాన్ నెక్స్ట్ జెన్ పాఠశాలలో బుధవారం ముందస్తు రాఖి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఆరవ తరగతి విద్యార్థులు సొంతంగా రాఖీలు తయారు చేశారు అలాగే పాఠశాల యాజమాన్యం చే పంచబడిన రాఖీలను విద్యార్థులు విద్యార్థినిలకు, విద్యార్థినులు విద్యార్థులకు కట్టి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్ మాట్లాడుతూ రాఖీ పండుగ అనేది మన పండుగలలో ప్రముఖ పండుగ అని, 2013 నుండి పాఠశాలలో ఈ పండుగని ఘనంగా నిర్వహిస్తున్నామని, రక్షాబంధన్ అనేది రెండు పదాల కలయిక అని, రక్షా అంటే రక్షణ అని, బంధన్ అంటే సూత్రం అని తెలియజేశారు. తదనంతరం పాఠశాల కొండబత్తిని శ్రీనివాస్ మాట్లాడుతూ నీవు నాకు రక్ష, నేను నీకు రక్ష, మనం దేశానికి రక్ష అని విద్యార్థులచే చెప్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దాసరి కోటేశ్వర్, డైరెక్టర్ తిరుపతి యాదవ్, ప్రిన్సిపల్ కొండబత్తిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్తులు పాల్గొన్నారు.

## చొప్పదండిలో హరితహారం



**చొప్పదండి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
తెలంగాణకు హరితహారం కార్యక్రమంలో భాగంగా కోటి వృక్షార్చన కార్యక్రమాన్ని చొప్పదండి మండలములోని రుక్మాపూర్ గ్రామంలో మండల పరిషత్ అధ్యక్షులు చిలుక రవీందర్ గారి సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎంపీపీ స్వయంగా మొక్కలు నాటుతు మిగతా వారితో కూడా మొక్కలు నాటించడం జరిగింది మొత్తం 750 మొక్కలు నాటడం జరిగింది. ఇందులో పలు రకాల పండ్ల మొక్కలను కొబ్బరి మొక్కలను నాటడం జరిగింది. మనం ఈరోజు నాటే మొక్కలు భవిష్యత్ తరాలకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీపీ గ్రామస్థులకు తేలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప అటవీ శాఖ అధికారి భరన్ రుక్మాపూర్ సర్పంచ్ చిలుక లింగయ్య, పంచాయతీ కార్యదర్శి మహితాబ్, ఉప సర్పంచ్ చిరంజీవి గ్రామపంచాయతీ పాలకవర్గం, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని 16 గ్రామాలలో కూడా ఆయా సర్పంచ్ల మరియు గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈ ఒకరోజు ఒక కోటి మొక్కలు నాటడం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

## హత్య కేసులో ఏడుగురు నేరస్థుల అరెస్ట్, రిమాండ్ మీడియా సమావేశంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి వెల్లడి




**మెట్ పల్లి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
మెట్ పల్లి పట్టణంలో ఈ నెల 20 రాత్రి కన్నం సతీష్ అనే యువకుడిని హత్యచేసిన సంఘటనలో 7గురు నేరస్తులను పోలీసులు పట్టుకొని రిమాండుకు తరలించినట్లు బుధవారం డీఎస్పీ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. మెట్ పల్లి పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్ రెడ్డి మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు. పట్టణానికి చెందిన కన్నం సతీష్ ను పాత కక్షలతోనే కట్టెలతో, ఇటుకలతో కొట్టి చంపారని డీఎస్పీ పేర్కొన్నారు. మృతుడు కన్నం సతీష్ ప్రధాన నేరస్థుడైన జక్కం రాజేశ్ 2016లో గొడవలు జరిగాయని, అయితే 2020లో రాజీ పడ్డారని, అయినప్పటికి పాతకక్షలను మన్సులో పెట్టుకొని హత్య చేశారని వివరించారు. నేరస్తులు ఎ జక్కం రాజేశ్, పాతర్ల నవీన్, నేరవేని రమేశ్, తాటికొండ రామకృష్ణ, గుండు గోపాల్, చింతకింది హరీష్, మిట్టపెల్లి రాంమోహన్ ను అమ్మక్కపేట సమీపంలో పట్టుకొని అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు డిఎస్పీ రవీందర్ తెలిపారు. వీరి వద్ద నుంచి కారు, ఏడు సెల్ఫోన్లు, రెండు ద్విచక్రవాహనాలను స్వాదీనం చేసుకున్నట్లు మీడియా సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో మెట్పల్లి సీఐ లక్ష్మినారాయణ. ఎస్ఐలు శ్యాంరాజ్, ఉమాసాగర్, నవీన్ లున్నారు.



జగిత్యాల శాతవాహన యు.పి.ఎస్. పాఠశాలలో జరిగిన ముందస్తు రాఖీ పండుగ వేడుకలు. ఆనందంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు. వారికి సహకరించిన ఉపాధ్యాయ బృందం.

## డా. సుదీర్ కుమార్ జన్మదినం శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి మండల నాయకులు





**ఎల్కతుర్తి ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుదీర్ కుమార్ జన్మదినం సందర్బంగా ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్విట్స్ పంచి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్కతుర్తి జేడ్పిటిసిగా హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లా అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషిస్తున్నారని తెలిపారు అనంతరం ప్రెస్ మీట్ నిర్వహించి ఇటీవల హుస్నాబాద్ శాసనసభ్యులు సతీష్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన పొన్నం ప్రభాకర్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేని పక్షంలో హుస్నాబాద్ నియోజకవర్గంలో తిరగనివ్వమని హెచ్చరించారు అనంతరం సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గ%శీ% దినదిన అభివృద్ధి చెందుతుంది అంటే ఆ కృషి సతీష్ కుమార్ ది మీరు ఎంపీగా ఉండి ఏం అభివృద్ధి చేశారని నిలదీశారు. మీరు చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోకపోతే హుస్నాబాద్ నియోజకవర్గంలో తిరుగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బురుగుల రామారావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి సోషల్ మీడియా ఎల్కతుర్తి మండల అధ్యక్షులు గుండేటి సతీష్, జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్, కార్యదర్శి జూపాక జడ్సన్, మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి, సురేష్ రెడ్డి, సాతూరి చంద్రమౌళి కొమురయ్య జంగం రాజు సుధాకర్ యూత్ నాయకులు ఉట్కూరి కార్తీక్, రజినీకాంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనీస సామర్థ్యాలైన అభ్యసన ఫలితాలను సాధించడమే ఉన్నతి

### - జిల్లా విద్యాధికారి సిహెచ్ వీఎస్ జనార్ధన్ రావు



**హుజూరాబాద్ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన ఉన్నతి ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాలలో భాగంగా బుధవారం రోజు హుజూరాబాద్ డివిజన్లో జరుగుతున్న తెలుగు విభాగం ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటర్లను జిల్లా విద్యాధికారి సి హెచ్ వి ఎస్ జనార్ధన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనీస సామర్థ్యాలైన చదవడం రాయడంతో పాటు సామర్థ్యాలవారీగా అభ్యసన ఫలితాలను సాధించడమే ఉన్నతి ఉద్దేశమని, ఇందుకోసం ఉపాధ్యాయులు పాఠశాలకు వెళ్ళగానే ముందుగా బేస్ లైన్ టెస్ట్ నిర్వహించుకోవాలని, ఆ తర్వాత పిల్లల స్థాయి నిర్ధారణ పరీక్ష నిర్వహించుకొని ఆశించిన విద్యా లక్ష్యాలు సాధించడానికి తగిన ప్రణాళికలు రూపొందించి, వాటిని అమలు చేయాలని ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా పాఠ్యప్రణాళికలు, పీరియడ్ ప్రణాళికలు ఇక్కడే తయారు చేసుకుని వెళ్లాలని శిక్షణను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. కేంద్రాన్ని చక్కగా నిర్వహిస్తున్న కోర్సు డైరెక్టర్ వి సత్య ప్రసాద్ ని అభినందించారు. కార్యక్రమంలో సెక్టోరియల్ ఆఫీసర్ కర్ర అశోక్ రెడ్డి, స్టేట్ రిసోర్స్ పర్సన్స్ గాజుల రవీందర్, డాక్టర్ వేణుగోపాల రెడ్డి, తెలుగు రిసోర్స్ పర్సన్లు నంది శ్రీనివాస్, స్తంభంకాడి గంగాధర్ సంజీవయ్య, రవికుమార్ , మండల విద్యాధికారి నరసింహారెడ్డి మరియు హుజూరాబాద్, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్, శంకరపట్నం, జమ్మికుంట మండలాల తెలుగు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కోరుట్ల ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ ఉత్సవం



**కోరుట్ల ఆగస్ట్ 30 ( ప్రజామంటలు):**
కోరుట్ల రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో బుధవారం సీఎంఎస్ గార్డెన్లో రక్షాబంధన్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బద్ది నరసయ్య మాట్లాడుతూ రక్షాబంధన్ ఉత్సవం అనేది భారత సంస్కృతిక సాంప్రదాయాలతో ముడిపడి ఉన్నదని అక్క,అన్నా,చెల్లె తమ్ముడు రక్త సంబంధాలతో ఉన్నదని పాండవుల కాలంలో శ్రీకృష్ణ భగవానుడు పాండవులు అందరికీ రక్షగా ఉండాలని ద్రౌపది విన్నపం కొరకు పాండవులందరినీ రక్షించాలని కోరుకుందని సమాజంలో అందరూ సమానమని ఈ రక్షాబంధనం గుర్తు చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య వక్త గా విచ్చేసిన జగిత్యాల జిల్లా సేవ ప్రముఖ్ ఆకు రాజేందర్ మాట్లాడుతూ....మానవ సంబంధాలన్నీ కూడా రక్తసంబంధాలపై ఆధారపడి ఉంటాయని ఆ సంబంధాలే అన్న చెల్లెలు అక్క తమ్ముడు అని అనాదిగా సాంప్రదాయాలతో ముడిపడి ఉన్నది అందుకే ఈ రక్షాబంధనం రాఖీలతో కుటుంబ సభ్యులందరూ క్షేమంగా ఉండాలని రక్షగా రాకిని కట్టుతారని, హిందూ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని హిందువుల సంప్రదాయం ప్రకారం చెట్టును కూడా పూజిస్తారని కావున పర్యావరణం కూడా సమాజంలో కుటుంబంలో ముడిపడి ఉంటుందని కులాలకు, వర్గాలకు అతీతంగా హిందువులందరూ కలిసి ఐక్యంగా ఉండాలని తద్వారా దేశాన్ని,ధర్మాన్ని రక్షించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సహ వ్యవస్థ ప్రముఖ్ గట్ల శివకుమార్, కోరుట్ల వ్యవస్థ ప్రముఖ్ గంగుల రాజ్ కుమార్, చిట్యాల శివ, గట్ల ప్రవీణ్, రొండి రవికుమార్, బద్రి సృజన్,మార్గం నరేష్,ధనుష్ నగర కార్యకారిని తదితరులు పాల్గొన్నారు.

## ఈటల ను కలిసిన గంగపుత్రులు సికింద్రాబాద్ టిక్కెట్ మద్దెర్ల శ్యాంసుందర్ కు ఇవ్వాలని వినతి



**సికింద్రాబాద్ ఆగస్ట్ 30 ( ప్రజామంటలు):**
సికింద్రాబాద్ భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ టికెట్ ను బీజేపీ సీనియర్ నేత మద్దెర్ల శ్యాంసుందర్ కు ఇవ్వాలని గంగపుత్ర సంఘ నాయకులు బీజేపీ ఎన్నికల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను కోరారు. బుధవారం సికింద్రాబాద్ గంగపుత్ర సంఘ నాయకులు సమిష్టిగా వెళ్ళి ఈటలను మర్యాద పూర్వకంగా కలిశారు. మద్దెర్ల శ్యాంసుందర్ చిన్నప్పటి నుంచే ఆర్.ఎస్.ఎస్ భావజాలం కలిగి ఉండి, బీజేపీ పక్షాన ఉంటూ వస్తున్నారని తెలిపారు. గత కొన్నేండ్లుగా శ్యాంసుందర్ అనేక ఉచిత వైద్య శిభిరాల నిర్వహణ, విద్యార్థులకు ఆర్థిక సాయం అందించడంతో పాటు వరదలు, వర్ష బీభత్స లాంటి ప్రకృతి విపత్కర సమయాల్లో బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటూ, అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నారని వారు ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్ళారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో గంగపుత్రులు అధిక సంఖ్యలో ఉన్నారని, మద్దెర్ల శ్యాంసుందర్ కు బీజేపీ టిక్కెట్ ను ఇస్తే, భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని సంఘ ప్రతినిధులు ఈటల రాజేందర్ తో మాట్లాడుతూ, ప్రామిస్ చేశారు. ఈ సందర్భంగా మద్దెర్ల శ్యాంసుందర్, సంఘ నాయకులతో కలసి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ను శాలువాతో సత్కరించి, పూల బోకేను అందచేశారు. శ్యాంసుందర్ ప్రొఫైల్ ను ఈటల రాజేందర్ కు అందచేశారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘ ప్రెసిడెంట్ గడప శ్రీహరి, సిటీ మాజీ ప్రెసిడెంట్ గూడబోయిన శివరత్నం, సికింద్రాబాద్ సంఘ నాయకులు కర్మకొండ సత్యనారాయణ, పూస రాజ్ కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఐఎంఎ అసోసియేషన్ భూమి పూజ పాల్గొన్న ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



**కోరుట్ల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
పట్టణంలోని వెటర్నరీ కాలేజ్ ఎదురుగా ఐఎంఎ అసోసియేషన్ వారి భూమి. ఐ ఎం.ఎ. కార్యక్రమంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ అనూప్ రావు, కోరుట్ల ఐ.ఎం.ఎ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేష్ రేగొండ, జనరల్ సెక్రెటరీ డాక్టర్ జగదీష్, కోశాధికారి డాక్టర్ అన్వేష్, ఐ.ఎం.ఎ స్టేట్ ప్రెసిడెంట్ బి న్ రావు, డి ఎం హెచ్ ఓ. పుప్పాల శ్రీధర్, డాక్టర్ సంజయ్ కుమార్ సీనియర్ వైద్యులు, డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ దిలీప్ రావు, డాక్టర్ మహాదేవ్, అశోక్ బాబు, శంకర్ రమేష్, మనోజ్, నరేష్, రాజేశ్రంగనాథ్, సంతోష్, మహిళా వైద్యులు, డాక్టర్ ప్రియాంక రేగొండ, డాక్టర్ స్వీటీ అనుప్, డాక్టర్ అనురాధ, డాక్టర్ శ్రీలత, డాక్టర్ అనురాధ జగదీశ్వర్, ప్రియాంక, శృతి, జ్యోత్స్న, గీత, విజయశ్రీ, మధు శ్రీ, దంత వైద్యులు డాక్టర్ రాజేందర్, డాక్టర్ ఆదేపు అనురాగ్, సాజిత్, శ్రీనివాస్ పూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్లు, బి.ఆర్.ఎస్ పట్టణ అధ్యక్షుడు అన్నం అనిల్, వైస్ చైర్మన్ గడ్డమీద పవన్, పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ సాధించుకోవడమే మా అంతిమ లక్ష్యం



**మహాదేవపూర్ ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ భవనం వద్ద రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు మొదలయ్యాయి. మొదటి రోజు నిరాహార దీక్షలో రెవెన్యూ సాధన కమిటీ పాల్గొన్నారు. మండల కేంద్రంలో పూర్వపు తాలూకాను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతాయని రెవిన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు అన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కోఆర్డినేటర్ బెల్లంపల్లి సురేష్ మాట్లాడుతూ.... మహాదేవపూర్ మండలంలో పరిపాలన సౌలభ్యం కోసం మండలంలో సబ్ డివిజన్ సంబంధించిన ఆఫీసులు మండల కేంద్రంలో ఉన్నాయని మారుమూల మండలాన్ని అభివృద్ధి చేయడానికి రెవెన్యూ డివిజన్ ను మహాదేవపూర్ మండలంలో ఏర్పాటు చేయాలని రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ కోఆర్డినేటర్ అన్నారు ఈ రిలే నిరాహార దీక్షకు సంఘీభావంగా అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ తరపున రెవెన్యూ డివిజన్ అయ్యేవరకు సంపూర్ణ మద్దతు ఉంటుందని రెవెన్యూ డివిజన్ కోసం కాంగ్రెస్ పార్టీ తరపున ఉద్యమాలు కూడా చేస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో కో కన్వీనర్లు తోడిచేల దుర్గయ్య గడ్డం స్వామి వీర గంటి రాజమౌళి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేతకారి రాజబాబు ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మంథని రవితేజ సీనియర్ నాయకులు నల్ల భూగ ధర్మయ్య, యాదవ సంఘం నాయకులు పిడుగు బాపు తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటను ధ్వంసం చేసిన కేసులో ఇద్దరి అరెస్ట్



**తరిగొప్పుల ఆగస్టు30 (ప్రజామంటలు):**
ట్రాక్టర్ సాయంతో సాగు చేస్తున్న పత్తి పంటను ధ్వంసం చేసిన కేసులో మండల కేంద్రానికి చెందిన ఇద్దరు వ్యక్తులను 14 రోజులు రిమాండ్ కు తరలించినట్టు ఎస్సై నరేష్ తెలిపారు. మండల కేంద్రం శివారు లోని సర్వేనెంబర్ 213లో 25 గుంటల భూమిని నర్సాపూర్ గ్రామానికి చెందిన ఎంగల మల్లేష్ మండల కేంద్రానికి చెందిన యాటలే సుదర్శనం వద్ద 2009వ సంవత్సరంలో కొనుగోలు చేసి సాగు చేసుకుంటున్నాడు. ఇట్టి 25 గుంటల భూమిని యాటెల్లి సుదర్శనం తన కూతురు పేరున రిజిస్ట్రేషన్ అట్టి భూమిని ఎంగళ మల్లేశం పత్తి సాగు చేస్తున్న క్రమంలో దామర నూతన కుమార్%శ్రీ%, ఎడ్ల నవీన్ ట్రాక్టర్ సహాయంతో పత్తి పంటను దున్ని వేయడం జరిగింది. బాధిత రైతు ఎంగల మల్లేశం ఫిర్యాదు మేరకు నలుగురు పైన కేసు నమోదు చేయడం జరిగింది. ఎడ్ల నవీన్ , దామెర నూతన్ కుమార్ న్యాయస్థానం ముందు హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు.

## ఏఎన్ఎంల ను రెగ్యులర్ చేయాలని కోరుతూ : జిల్లా కలెక్టరేట్ వరకు ర్యాలీ



**జగిత్యాల ఆగస్ట్ 30 (ప్రజామంటలు):**
జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయం ఎదుట ఏఎన్ఎంల సమ్మె 15 రోజులుగా సమ్మె కొనసాగుతుంది. ఈ సందర్భంగా బుధవారం ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్న శిబిరం నుండి ఏఎన్ఎంలు ర్యాలీగా బయలుదేరి ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరుతూ నినాదాలు చేస్తూ స్థానిక తహసిల్ చౌరస్తా, కొత్త బస్టాండ్ మీదుగా కలెక్టరేట్ కార్యాలయం వరకు రాలిగా బయలుదేరారు. వెంటనే ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేసి నోటిఫికేషన్ రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడటంలో రాత్రి, పగలు సేవలందిస్తు, కరోనాను నియంత్రించడంలో ముందుండి సేవలందించామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి మమ్ములను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు.

# తెలంగాణ సాంస్కృతిక సారధులకు పిఆర్సి అమలు హర్షం వ్యక్తం చేస్తున్న కళాకారులు



**జమ్మికుంట 30 (ప్రజామంటలు):**
తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం కోసం కాలికి గజ్జ కట్టి గోసి గొంగడేసి తెలంగాణ వ్యాప్తంగా ధూమ్ ధామ్ కార్యక్రమం నిర్వహించి ఆటపాటలతో కొట్లాడిన కళాకారులకు స్వరాష్ట్రంలో మొదటి ఉద్యోగాలు ఇచ్చిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ది. గత తొమ్మిది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాల పైన ఆటపాటలతోని ప్రతిపల్లె తిరుగుతూ పథకాలపై అవగాహన కల్పిస్తున్న 583 మంది సారధి కళాకారుల కష్టాలను దృష్టిలో ఉంచుకొని 33% పిఆర్సి అమలు చేసి కళాకారుల జీవితాల్లో వెలుగు నింపినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారికి అదేవిధంగా పిఆర్సి అమలు చేయడం కోసం అశేషమైన కృషిచేసిన తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ రసమయి బాలకిషన్ మరియు తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ లకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా కళాకారులు రామంచ భరత్ మాట్లాడుతూ.... తెలంగాణలో ముఖ్యమంత్రి గారి ఆలోచనతో ఉపాధి పొందిన 583 కళాకారుల కుటుంబాలు జీవితకాలం కేసీఆర్ ని గుర్తుపెట్టుకుంటారని, ముఖ్యమంత్రి వెన్నంటే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి కళాకారులు తాళ్ల సునీల్ జూపాక శివ మరముల ఆనందం యోచన ఎండి రహీం దుగ్గల శ్రీధర్ గొల్లపల్లి శ్రీకాంత్ ముషం యోగానంద్ జీడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



చిల్పూర్ మండలంలో కృష్ణాజిగూడెం గ్రామంలో ముదిరాజ్ లు పెద్దమ్మకు సాయంత్రం ఎల్లమ్మ, పోచమ్మ లకు బోనాలతో గొల్లడోళ్ళ, కళాకారుల డప్పు చప్పుల్లతో అంగరంగ వైబావంగా దేవతలకు నైవేద్యాలు సమర్పించారు. పిల్ల పాపలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని మొక్కులు సమర్పించిన ప్రజలు.
ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ కుల పెద్దలు పాల్గొన్నారు.

# ఇష్టారాజ్యంగా నాలుగు వరుసల రహదారి నిర్మాణం

ఆసిఫాబాద్:జిల్లాలో నాలుగు వరుసల రహదారి పనులు ప్రారంభమై మూడేళ్లు దాటిపోయింది. ఇప్పటికీ వీయూపీ(వెహికల్ అండర్ పాసింగ్)లు నిర్మాణ దశలోనే ఉన్నాయి. రాజకీయ నేతల ఒత్తిళ్లకు తలొగ్గి వారికి అనుకూలమైన ప్రదేశాల్లో వీయూపీలను నిర్మిస్తున్నారని స్థానికులు ఆందోళలను చేసినా.. సంబంధిత అధికారులు స్పందించడం లేదు. గ్రామాల్లో కనీసం సర్వీసు రోడ్లు సైతం ఏర్పాటు చేయకపోవడంతో రహదారి పూర్తయిన తర్వాత ప్రజలకు ఇక్కట్లు తప్పేలా లేవనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విస్తరణ పనుల్లో భూములు కోల్పోయిన చాలామందికి ఇప్పటికీ పరిహారం రాలేదు. ఆదుకోవాలని నిర్వాసితులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించే ఫిర్యాదుల విభాగానికి 320 వరకు నిర్వాసితులు అర్జీ పెట్టుకున్నారు. 380 హెక్టార్ల భూమిని సేకరించిన అధికారులు అందుకు రూ.78 కోట్ల వరకు పరిహారం చెల్లించారు. మరో రూ.2 కోట్ల పరిహారం చెల్లింపు పెండింగ్‌లో ఉంది. కొందరు అనర్హులకు సైతం పరిహారం అందగా.. పొరపాటు జరిగిందని రెండేళ్ల క్రితమే చెప్పిన అధికారులు.. ఆ సొమ్ము తిరిగి రాబట్టడంలో విఫలమవుతున్నారు. మరోవైపు ఇళ్లు, పంట చేన్లను కోల్పోయిన అనేక మందికి పరిహారం రాలేదు. వాంకిడి మండల కేంద్రంలో చౌపన్‌గూడ వెళ్లే మార్గంలో ఉన్న కూడలి వద్ద వీయూపీ అత్యవసరమని గుర్తించారు. అనంతరం వీయూపీని ఓ నేత ప్రోద్బలంతో ఆయన కాంప్లెక్స్ ఎదుట నిర్మిస్తున్నారని గ్రామస్థులు ఆందోళన చేశారు. అయినప్పటికీ నేత చెప్పిన చోటే గుత్తేదారు వీయూపీని నిర్మిస్తుండటం గమనార్హం. రెబ్బెన మండలంలోని పులికుంట, నక్కలగూడ, ఇంద్రానగర్ గ్రామాల వద్ద సర్వీసు రోడ్ల



నిర్మాణమే చేపట్టలేదు. రెబ్బెన మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రి ప్రహరీని గుత్తేదారు కూల్చేశారు. కేవలం రూ.లక్షన్నర వరకే పరిహారం అందించారు. రూ.10 లక్షల వరకు వ్యయం అవుతుందని, ఈ డబ్బులతో గోడ ఎలా నిర్మించాలని వైద్యాధికారులు అంటున్నారు. కూల్చేసిన ప్రయాణ ప్రాంగణాల స్థానంలో కొత్తవి నిర్మించకపోవడంతో ప్రజలు ఎండలోనే వాహనాల కోసం నిరీక్షిస్తున్నారు. వీటికి సంబంధించి డబ్బులు సైతం ఇవ్వలేదని పంచాయతీ సిబ్బంది వాపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా 400 మంది పరిహారం అందని బాధితులున్నారు. మా సోదరి విజయలక్ష్మి పేరు మీద ఉన్న 8 గుంటల భూమి రహదారి విస్తరణలో పోయింది. కేవలం రూ.79 వేల పరిహారం మాత్రమే ఇస్తామని అధికారులు అంటున్నారు. మా జీవనాధారమైన భూమిని తీసుకొని అంత తక్కువ ఇస్తే.. ఎలా బతకాలి. పరిహారం పెంచాలని అధికారుల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేదు. రహదారి విస్తరణలో భూములు కోల్పోయిన వ్యక్తులకు వివిధ కారణాలతో పరిహారం రాకపోతే విచారణ చేసి, త్వరలోనే అందేలా చూస్తాం. ప్రణాళిక ప్రకారమే వీయూపీలను నిర్మిస్తున్నాం.


# ఆగని రేషన్ బియ్యం అక్రమ దందా!

కరీంనగర్ : కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలం కాసింపేటకు చెందిన ఓ వ్యక్తి తిమ్మాపూర్ మండలం నల్లగొండ గ్రామ శివారులోని ఇందిరమ్మ ఇళ్లలో 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమంగా నిల్వ చేయగా, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. కోతిరాంపూర్‌కు చెందిన వ్యాపారి మహారాష్ట్రకు తరలించడానికి సిద్ధంగా ఉన్న 30 క్వింటాళ్ల సరకు పట్టుకొని ఒకటో ఠాణా పోలీసులకు అప్పగించారు. కరీంనగర్‌లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఇరవై రోజుల కిందట 130 క్వింటాళ్ల బియ్యం పట్టుకున్నారు. ఏడుగురిని స్థానిక పోలీసులకు అప్పగించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతోంది. టాస్క్‌ఫోర్స్ పోలీసులు, రెవెన్యూ, పౌర సరఫరాల శాఖాధికారులు దాడులు చేస్తున్నా.. పూర్తి స్థాయిలో అడ్డుకట్ట వేయలేకపోతున్నారు. సేకరించిన సరకును వ్యాపారులు కస్టం రైస్ మిల్లింగ్‌కు తరలిస్తున్నారు. మరికొందరు ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొందరు స్థానిక టిఫిన్ సెంటర్లు, హోటళ్లకు విక్రయిస్తున్నారు. ఏయే ప్రాంతాల్లో ఏవిధంగా దందా కొనసాగుతుంది. ఒకప్పుడు రేషన్ బియ్యం అక్రమ దందాకు కేంద్రంగా ఉన్న కరీంనగర్‌లోని రేకుర్తి, తీగలగుట్టపల్లిలో అధికారుల చర్యలతో తగ్గుముఖం పట్టింది. ఇప్పుడు దళారులు కొత్త స్థావరాలను ఏర్పాటు చేసుకున్నారు. పల్లెలు, పట్టణాల నుంచి సేకరించిన సరకును కొందరి ఇళ్లల్లో నిల్వ చేసి, అర్ధరాత్రి సమయంలో గుట్టుచప్పుడు కాకుండా తరలిస్తున్నారు. ప్రభుత్వం చౌక ధరల దుకాణాల్లో ఉచితంగా ఇస్తున్న దొడ్డు బియ్యాన్ని చాలామంది తినడంలేదు. అక్కడ కొనుగోలు చేసి, ఇతరులకు విక్రయిస్తున్నారు. కొందరు దళారులు ద్విచక్రవాహనాలు, ఆటోలపై ఇంటింటికి తిరుగుతూ కొనుగోలు చేస్తున్నారు. మరికొందరైతే ఏకంగా రేషన్ దుకాణాల వద్ద తిష్ఠ వేసి, అక్కడ కొంటున్నారు. లబ్ధిదారుల నుంచి రూ.8కు కొని, బడా వ్యాపారులకు రూ.12 వరకు విక్రయిస్తున్నారు. ఇలా సేకరించిన బడా వ్యాపారులు వాటిని కస్టం రైస్ మిల్లింగ్ కోసం మిల్లుల యాజమానులకు విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. వారు వే బిల్లుపై ఎఫ్‌సీఐ గోదాంలోకి నేరుగా చేర్చుతున్నట్లు తెలిసింది. రీ సైక్లింగ్ పోను మిగిలిన సరకును కాళేశ్వరం మీదుగా మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌కు ఎగుమతులు చేస్తున్నారు. కరీంనగర్




ఒకటో ఠాణా పోలీసులు పట్టుకున్న వ్యాపారి మహారాష్ట్రకు విక్రయించడానికి సిద్ధం చేసిన బియ్యాన్ని పట్టుకున్న విషయం తెలిసిందే. ఉన్నతాధికారులు కొత్త వారు వచ్చిన సమయంలోనే ఈ దందాపై కొరడా ఝుళిపిస్తున్నారు. కొన్నాళ్లు గడవగానే షరా మాములుగా మారుతుంది. బియ్యం పట్టుకున్న సమయాలను గమనిస్తే ఈ విషయం అర్థమవుతోంది. గతంలో వ్యాపారులను పట్టుకొని ఏకంగా కౌన్సెలింగ్ చేశారు. కొన్ని నెలల తర్వాత మళ్లీ మొదటికొచ్చింది. ఉమ్మడి జిల్లాలో చాలా హోటళ్లు, అల్పాహార తయారీ కేంద్రాల్లో ఈ దొడ్డు బియ్యంతోనే దోశలు చేస్తున్నారు. గతంలో ఈ విషయంపై ఆరోపణలు వచ్చిన సమయంలో ఉన్నతాధికారులు రెండు టిఫిన్ సెంటర్లపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వం ప్రజల ఆకలిని తీర్చేందుకు బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నా.. సగం మంది మాత్రమే తింటున్నారు. మిగతా సగం మంది బయట విక్రయిస్తుండడంతో దందాకు ముగింపు పడడంలేదు. ప్రభుత్వమే సన్నబియ్యం ఇస్తే ఈ సమస్య ఉండదు. ఇప్పటికే ప్రభుత్వం వసతిగృహాలు, పాఠశాలలకు సరఫరా చేస్తోంది. గతంలో ప్రభుత్వం సూచనల మేరకు రైతులు సన్న రకాలు పండించినా.. గిట్టుబాటు ధర రాకపోవడంతో మానేశారు. సన్న రకాలకు ప్రత్యేక గ్రేడింగ్ ఇచ్చి ధర పెంచితే రైతులూ సాగుకు ముందుకొస్తారు. రేషన్ బియ్యాన్ని అక్రమ తరలింపునకు అడ్డుకట్ట వేయడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశాం. ఇవి నిరంతరం పని చేస్తున్నాయి. సాధ్యమైనంత వరకు తగ్గిస్తున్నాం. ఎవరికైనా సమాచారం తెలిస్తే మాకు ఫిర్యాదు చేయండి.

# వరి పంటపై తెగుళ్ల పంజా



ఎల్లారెడ్డిపేట:రెక్కలు ముక్కలు చేసుకొని సాగు చేసిన పంట వరిపై తెగుళ్లు పంజా విసురుతున్నాయి. మూడు రకాల తెగుళ్లు దాడి చేస్తుండటంతో అన్నదాతలు దిగులు చెందుతున్నారు. వరి పొట్ట దశకు చేరుకున్న ప్రస్తుత తరుణంలో తెగుళ్ల విజృంభణతో కర్షకులు ఆందోళన చెందుతున్నారు. పురుగు మందులు పిచికారీ చేస్తూ ఆర్థిక నష్టాలను చవిచూస్తున్నారు. మెట్ట ప్రాంతమైన జిల్లాలో యాసంగిలో మొత్తం 1,72,465 ఎకరాల్లో అన్ని రకాల పంటలు సాగవగా అత్యధికంగా వరి 1,70,451 ఎకరాల్లో వేశారు. మిగతా పంటలైన మొక్కజొన్న 744 ఎకరాలు, గోధుమ 88, నువ్వు 152, పొద్దుతిరుగుడు 304, శనగ 375 ఎకరాల్లో సాగు చేశారు. 287 ఎకరాల్లో ఇతర పంటలను వేశారు. పంటల సాగు ఆశాజనకంగా ఉన్నప్పటికీ ఒక్కసారిగా తెగుళ్లు పంజా విసురుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట, ముస్తాబాద్, వీర్నపల్లి, బోయినపల్లి, తంగళ్లపల్లి, చందుర్తి తదితర మండలాల్లో మొగిపురుగు, బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు, కాండం కుళ్లు తెగులు ఉద్ధృతి కనిపిస్తోంది. ఇబ్బడిముబ్బడిగా పురుగుల మందులు పిచికారీ చేస్తూ ఆర్థికంగా నష్టపోతున్నారు. తెగుళ్ల ఉద్ధృతి తగ్గకపోతే దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరిలో మొగిపురుగు ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు వ్యవసాయశాఖ అధికారులు గుర్తించారు. తల్లిపురుగులు ఆకుల చివరి భాగాల్లో వాలి గుడ్లను పెడుతున్నాయి. పంట ఈనే సమయంలో ఈ పురుగు కాండం లోపలిభాగాన్ని తొలుస్తుండటంతో గింజ పాలుపోసుకోకుండా తెల్లకంకులు ఏర్పడుతున్నాయి. బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులుతో ముదురు ఆకులు పసుపు వర్ణంలోకి మారుతున్నాయి. ఈ తెగులుతో పోషకాల సరఫరా నిలిచిపోయి, మొక్క చనిపోతుంది. ఒక కమతం నుంచి మరో కమతానికి నీటితో, గాలిద్వారా బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు వ్యాపిస్తోంది. ఆకు పచ్చగా ఉండాల్సిన పైరు క్రమంగా ఎండిపోయినట్లుగా కనిపిస్తోంది. వరి ఈనే దశలో ఉన్న ప్రస్తుత తరుణంలో కుళ్లు శిలీంధ్ర తెగులు వ్యాపిస్తుండగా వరి దుబ్బ మొత్తం కుళ్లిపోతుంది. తెల్ల కంకులు ఏర్పడుతున్నాయి. ఈ మూడు రకాల తెగుళ్లు వరిని తీవ్రంగా నష్టపరుస్తున్నాయి. నాకు ఉన్న 3 ఎకరాల్లో వరిపంట సాగు చేశాను. ప్రస్తుతం పొట్టదశలో ఉండగా తెగుళ్లు సోకుతున్నాయి. పురుగు మందుల కొనుగోలుకు ఇప్పటికే రూ. 10 వేల వరకు ఖర్చు చేశాను. వరి కర్రల్లో ఎదుగుదల లోపించింది. పురుగు మందుల వినియోగంతో పెట్టుబడి ఖర్చులు తడిసిమోపెడవుతున్నాయి. పొట్ట దశలో ఉన్న వరికి ముందుగానే పురుగు మందులను పిచికారీ చేయడం వల్ల తెగుళ్లను నివారించవచ్చు. మొగిపురుగు నివారణకు కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ పొడి 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్లాంటామైసిన్ 0.5 గ్రాములు, కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు పొడిమందులను రెండింటిని లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. కాండం కుళ్లు నివారణకు టెబుకొనజోల్, ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ మందుల మిశ్రమం 0.5 గ్రాములను లీటరు నీటితో కలిపి స్ప్రే చేయాలి.

# నత్తనడకన చెక్‌డ్యాంల నిర్మాణం



పెద్దపల్లి :మంథని మండలం చిన్నఓదాల వద్ద చెక్‌డ్యాం కోసం పునాది తీసి దిమ్మెలు నిర్మించారు. గత ఏడాది కురిసిన వర్షాలకు ఓవైపు దిమ్మె కొట్టుకుపోయింది. దీన్ని తొలగించి మళ్లీ కొత్తగా నిర్మిస్తున్నారు. పరిసర ప్రాంతాల్లో భూగర్భ జల మట్టం పెంచి రైతులకు సాగునీటి వనరులను అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంగా జిల్లావ్యాప్తంగా వాగులపై చేపట్టిన ఆనకట్టల నిర్మాణం 'ఒక అడుగు ముందుకు.. రెండు అడుగులు వెనక్కి..' అన్న చందంగా మారింది. చెక్‌డ్యాంల నిర్మాణం పనులు ప్రారంభించి రెండేళ్లు గడుస్తున్నా పునాదులకే పరిమితమయ్యాయి. జిల్లాలో మానేరు వాగుపై 16, హుస్సేన్‌మియా వాగుపై 5 కలిపి మొత్తం 21 చెక్‌డ్యాంల నిర్మాణాన్ని రూ.234 కోట్ల వ్యయంతో చేపట్టారు. అయితే చాలా చోట్ల పనులు నాసిరక్మగా జరగడంతో నిర్మాణ దశలోనే కూలిపోయాయి. వరద ఉద్ధృతికి కొట్టుకుపోయాయి. గతేడాది భారీ వర్షాలకు చెక్‌డ్యాంల కరకట్టలు రెండు ముక్కలయ్యాయి. జూన్ చివరి నాటికి చెక్‌డ్యాం నిర్మాణాలు పూర్తి చేయాలన్న ఆదేశాలతో నీటిపారుదల శాఖ అధికారులు పనుల ప్రగతిలో వేగం పెంచారు. ఓదెల మండలంలో మానేరు వాగుపై పొత్కపల్లిలో రూ.17.35 కోట్లతో, ఇందుర్తిలో రూ.19.60 కోట్లతో, కనగర్తిలో రూ.19.22 కోట్లతో నిర్మిస్తున్న చెక్‌డ్యాం పనులు నత్తనడకన సాగుతున్నాయి. కనగర్తి వద్ద చెక్‌డ్యాం గతంలో కూలిపోవడంతో ఆ శిథిలాలను తొలగించి తిరిగి నిర్మిస్తున్నారు. సుల్తానాబాద్ మండలం కదంబాపూర్‌లో రూ.16.91 కోట్లు, గొల్లపల్లిలో రూ.15.91 కోట్లు, నీరుకుళ్లలో రూ.15.92 కోట్లు, మంచెరామిలో రూ.14.72 కోట్లు, గట్టెపల్లిలో రూ.16 కోట్లతో చేపట్టిన చెక్‌డ్యాం పనులు కూడా అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మంథని మండలం చిన్నఓదాల, అడవిసోమన్‌పల్లి గ్రామాల్లో రూ.29.32 కోట్లతో ఒకే గుత్తేదారు రెండు చోట్ల పనులు చేపట్టారు. మంథని బొక్కలవాగు ప్రాంతంలో రూ.45.6 లక్షలు, గోపాల్‌పూర్‌లో రూ.14.78 కోట్ల పనులకు వరద నీటి అటంకం ఏర్పడింది. ముత్తారం మండలం అడవిశ్రీరాంపూర్‌లో రూ.14.66 కోట్లు, ఖమ్మంపల్లిలో రూ.38.18 కోట్లతో చేపట్టిన పనులు కూడా పునాది దశకే పరిమితమయ్యాయి. రెండు చోట్ల ఇసుక తవ్వకాల పనులు ప్రారంభించారు. కాల్వశ్రీరాంపూర్ మండలంలో హుస్సేన్‌మియా వాగుపై అయిదు చోట్ల చెక్‌డ్యాం నిర్మాణాలు చేపట్టగా మడిపల్లి, పెగడపల్లి, కాల్వశ్రీరాంపూర్‌ల వద్ద పనులు పూర్తయ్యాయి. గతేడాది వర్షాలకు అవి కొట్టుకుపోయాయి. వాగులో ఉన్న ఇసుక, వరద కారణంగా పనులు ముందుకు సాగడం లేదు. జిల్లాలో మానేరు, హుస్సేన్‌మియా వాగులపై చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణాల్లో సాంకేతిక లోపాలు బహిర్గతమయ్యాయి. వరద ఉద్ధృతి అంచనా వేయడంలో ఇంజినీరింగ్ అధికారులు విఫలమయ్యారు. భారీ వర్షాలకు లక్ష క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటుందని డిజైన్ చేశారు. గతేడాది జులైలో అతి భారీ వర్షాలకు అంచనాలకు మించి 1.80 లక్షల క్యూసెక్కుల ప్రవాహం పోటెత్తడంతో నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దీంతో రీడిజైన్ చేసి సాంకేతిక సమస్యలను అధిగమిస్తున్నారు.

# అనుబంధ కాలువ నీరు అందేదెన్నడు?



పెద్దపల్లి:ఎస్సారెస్పీ కాలువ చివరి భూములకు నీరందించాలన్న ఉదాత్త ఆశయంతో చేపట్టినట్లు ప్రచారం చేసిన వరద కాలువ నీరు జిల్లా ఆయకట్టుకు చేరడం లేదు. ఓవైపు కరెంటు కోతలు, మరోవైపు వారబందీ పద్ధతిలో కాలువ నీటిని విడుదల చేస్తుండటంతో యాసంగిలో చివరి గ్రామాలకు నీరందడం లేదు. దీంతో జిల్లాలో ఫిబ్రవరి నెలాఖరు నుంచే కాలువ నీటి కోసం కాపలా కాయాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. పెద్దపల్లి, సుల్తానాబాద్, కాల్వశ్రీరాంపూర్, ముత్తారం, ఓదెల మండలాల్లో ఈ పరిస్థితి నెలకొనడంతో లింక్ కెనాల్(అనుబంధ కాలువ) ఆవశ్యకత మరోసారి తెరపైకి వచ్చింది. జిల్లాలోని ఎస్సారెస్పీ కాలువ చివరి భూములకు నీటిని అందించేందుకు గతంలో అనేక పథకాలకు ప్రణాళికలు రూపొందించారు. వెల్గటూర్ మండలంలోని బండలవాగు ప్రాజెక్టు మొదలు ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాజెక్టు వరకు పెద్దపల్లి, మంథని నియోజకవర్గాల్లోని చివరి భూములకు నీరందించాలనే లక్ష్యంతోనే అధికారులు ప్రతిపాదనలు తయారు చేశారు.
ఇవి కార్యరూపం దాల్చకుండానే వరద కాలువ నీటిని గ్రావిటీ ద్వారా కాకతీయ కాలువలోకి మళ్లించే లింక్ కాలువ నిర్మాణం తెరపైకి వచ్చింది. తక్కువ వ్యయం, అధిక ప్రయోజనం కలిగినది కావడంతో ప్రభుత్వం కూడా ఈ కాలువ నిర్మాణానికే ప్రాధాన్యం ఇచ్చింది. గంగాధర మండలం ర్యాలపల్లి నుంచి మల్యాల మండలం తాటిపల్లి వరకు 3.25 కిలోమీటర్ల పొడవైన లింక్ కాలువ నిర్మాణాన్ని కేవలం రూ.26 కోట్లతో పూర్తి చేశారు. తాటిపల్లి సమీపంలోని 98వ కిలోమీటరు రాయి వద్ద కాకతీయ ప్రధాన కాలువలోకి లింక్ కెనాల్ కలుస్తుంది.

# ప్రసాదాల కౌంటర్‌లో వినూత్న మార్పు

భద్రాచలం:భద్రాచలం రామాలయంలోని ప్రసాదాల కౌంటర్‌లో అనూహ్యమైన మార్పు చోటుచేసుకుంది. ఈ విభాగంలో తరచూ వివాదాలు తలెత్తడంతో పొరపాట్లకు ఆస్కారంలేని విధంగా ఈవో రమాదేవి తనదైన శైలి మార్పును చాటుతున్నారు. ప్రత్యేక ట్రేలను తెప్పించడంతో లెక్కల్లో పారదర్శకతకు మార్గం ఏర్పడింది. తయారీ విభాగం నుంచి కౌంటర్ వరకు లడ్డూలను పంపించే విధానంలో కీలక పరిణామం తీసుకోవడంతో సిబ్బంది సంతోషంగా ఉన్నారు. 100 గ్రాముల లడ్డూ ధర రూ.25. 200 గ్రాముల పులిహోర రుసుము రూ.15. 150 గ్రాముల చక్కర పొంగలి ధర రూ.15. 400 గ్రాముల కల్యాణ లడ్డూ ధర రూ.100. వీటిని తయారీ విభాగం నుంచి ప్లాస్టిక్ ట్రే ద్వారా విక్రయ విభాగానికి చేర్చుతుంటారు. ఇందులో రూ.25 లడ్డూల విషయంలో పలు సార్లు లెక్కల్లో తేడాలు వచ్చాయి. ప్రతి ట్రేకు 200 లడ్డూలు ఉంటాయి. రద్దీ



సమయంలో ట్రేలను మాత్రమే పరిగణలోకి తీసుకుని ఇందులో ఉన్న ప్రసాదం లెక్కలను పట్టించుకోరు. తయారీ వద్ద కావాలనిగానీ పొరపాటునగానీ తక్కువ లడ్డూలు ఉంచితే ఆ మొత్తాన్ని కౌంటర్‌లోని ఉద్యోగి భరించాల్సిందే. ఇలా పలుసార్లు చోటుచేసుకుంది.

# కొత్త పంచాయతీలు.. ప్రగతికి దూరం

మహబూబ్‌నగర్ : ప్రజలకు పాలనను మరింత చేరువ చేసి పల్లె ప్రగతికి బా టలు వేసేందుకు ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసింది. ఎన్నికలు నిర్వహించి కార్యవర్గాన్ని, పంచాయతీకి కార్యదర్శులను నియమించారు. ఇంతవరకు బాగానే ఉన్నా కొత్త పంచాయతీలకు వసతులు కల్పించటం, అభివృద్ధి పనులు చేపట్టటంపై దృష్టి సారించటం లేదు. నారాయణపేట జిల్లాలో 182 పంచాయతీలు ఉండగా నాలుగేళ్ల కిందట 98 కొత్తగా ఏర్పాటు చేశారు. మౌలిక వసతుల కల్పనకు నిధులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పంచా యతీలకు సొంత భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. కొన్ని ప్రాంతాల్లో చెట్ల కింద, ప్రభుత్వ పాఠశాల భవనాల్లో సమావేశాలు నిర్వహించుకుంటున్నారు.

మంజూరైన నిధులు నిర్వహణకే..: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టేందుకు ప్రతి పంచాయతీకి ట్రాక్టర్, ట్రాలీ, నీటి ట్యాంకర్ కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇందుకు అనేక పంచాయతీలు ఏడాది పాటు వచ్చిన అభివృద్ధి నిధులతో వాటి ని కొనుగోలు చేశారు. మరి కొన్ని పంచాయతీలు నెలనెలా వాయిదాలు చెల్లించే విధంగా పలు బ్యాంకుల నుంచి రుణ సదుపాయాన్ని పొందారు. ప్రతి నెల వాయిదాలతో పాటు వాటి నిర్వహణ భారం సర్పంచులపై పడుతుంది. తండాలు, చిన్న పంచాయతీలకు వస్తున్న నిధుల నిర్వహణ ఖర్చు లకే సరిపోవటంతో అభివృద్ధి పనులు చేప్టలేక పోతున్నామని సర్పంచులు వాపోతున్నారు. కేంద్రం ఇచ్చే 15వ ఆర్థికసంఘం, రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు తప్ప ఇతర వనరుల్లేని చిన్న పంచాయతీలకు గరిష్ఠంగా ఈ నిధులతో ఏడాదికి వచ్చే నిధులలో ట్రాక్టర్, ట్రాలీ ట్యాంకర్ల నిర్వహణ, మల్టీపర్పస్ వేతనాలు, డీజిల్ ఖర్చు, ట్రాక్టర్ కిస్తులు, మరమ్మతు కోసం ఏడాదికి కనీసం ఆరేడు లక్షల ఖర్చు అవుతుంది. దీంతో ఇతర పనులు ఆశించిన రీతిలో చేయలేకపోతున్నామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిన్న పంచాయతీలకు ఏడాదికి రూ.ఆరు లక్షలు మాత్రమే మంజూరవుతున్నాయి. మద్దూరు మండలంలోని భీంపూర్‌లో చిన్నగదిలో సమావేశాలు నిర్వహిస్తున్నారు. అచ్చంపల్లిలో నిధుల కొరతతో గ్రామంలో వీధి రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలకు జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా ఇటీవల 28 కొత్త పంచాయతీ భవనాలు మంజూరైయ్యాయి. పనుల ప్రారంభం కావలసి



ఉంది. కొత్తపల్లి మండలంలోని ఎక్కామేడ్‌లో కాల్వలు లేక రోడ్లపై మురుగు పారుతుంది. వీధి రహదారులు అధ్వానంగా తయారై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతుంది. ఉట్కూర్ మండలంలోని కొత్తపల్లి పంచాయతీలో భవనం లేక గుడి దగ్గర సమావేశాలు నిర్వహించుకుంటు న్నారు. కొత్తగా ఏర్పాటైన సమిస్తాపూర్ అద్దె భవనం లేక చెట్ల కింద సమావేశాలు నిర్వహిస్తున్నారు. కోస్గి మండలంలోని అప్పాయిపల్లి, కుమ్మరికుంటతండా, పీసీ తండా, సారంగరావుపల్లి కొత్తగా ఏర్పాటైన పంచాయతీల్లో భవనాలు లేక చెట్లకింద, పాఠశాల భవనాల్లో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆయా గ్రామాల్లో కాల్వలు లేక రోడ్లపై మురుగు నీరు పారుతోంది. దామరగిద్ద మండలంలోని యల్సన్‌పల్లి, చాకల్‌వానిపల్లి, ముస్తాపేట్ గ్రామాల్లో పంచాయతీ భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు. ఆయా గ్రామాల్లో నిధుల కొరతతో ప్రజలు సమస్యలతో ఇబ్బంది పడుతు న్నారు. కొత్తగా ఎన్నికైన పంచాయతీని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఎన్నిక ల్లో పోటీ చేసి సర్పంచిగా ఎన్నికయ్యాను. గ్రామానికి వచ్చిన నిధులతో ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంకర్ కొనుగోలు చేశాం. పంచాయతీకి వచ్చిన నిధులు నిర్వహణ ఖర్చులకే సరిపోతున్నాయి. అభివృద్ధి పనులు చేపట్టడం లేదు. గ్రామంలో అనేక విధుల్లో మురుగు కాల్వలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం కొత్త పంచాయతీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలి.మా గ్రామం కొత్తగా పంచాయతీ చేయటంతో ఎంతో సంతోషించాము. నాలుగేళ్లు గడిచినా ప్రత్యేక నిధులు లేక అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం. గ్రామంలో ఒక్క కాల్వ లేక ఇళ్ల నుంచి వచ్చే మురుగు నీరు రోడ్లపై పారుతుంది

## గుడిసెలు వేసుకున్న పేదలందరికీ

# పట్టాలు ఇవ్వాలి సీపీఐ(ఎం)

బోధన్:తరాలు మారినా పేదల బతుకులు మారలేవని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మి అన్నారు. 50 ఏండ్లుగా పేదలు కిరాయి ఇండ్లల్లోనే నివసిస్తున్నారని, పాలకులు వారికి కనీసం 120 గజాల ఇంటి స్థలం కేటాయించకపోవడం దారుణమని అన్నారు. నెహ్రూనగర్‌లో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం నెహ్రూనగర్‌లో చేపట్టిన భూపోరాట కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. గుడిసెలు వేసుకున్న పేదలతో మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు నిలువ నీడ కల్పించకపోవడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి పేదలు సుమారు 50 ఏండ్ల నుంచి అద్దె ఇండ్లల్లో ఉండి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. సరిగా పనులు లేక ఇంటి కిరాయి చెల్లించలేక పిల్లలను సైతం సరిగ్గా చదివించలేకపోయారని చెప్పారు. దీనికి తోడు పెట్రో, వంట గ్యాస్ ధరల పెరుగుదలతో నిత్యావసర ధరలు అమాంతంగా పెరిగాయని దీంతో బతకడమే కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరల మీద ధరలు పెంచుతూ మరింత భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం గ్యాస్ బండ ధర రూ.410 నుంచి 1220 రూపాయల వరకు పెంచడంతోపాటు డీజిల్, పెట్రోల్ , కూరగాయలు, పప్పులు ఉప్పులు నూనె కారం ధరలు పెంచుతూ పోతోందని ఆవేదన వ్యక్తం చేశారు.



పెద్దలకు రాయితీలు కల్పిస్తూ పేదలపై భారాలు మోపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బోధన్ ఎమ్మెల్యే షకీల్ గుడిసె వాసులకు అండగా ఉంటామని చెప్పారని, గుడిసెలు తొలగించొద్దని తహసీల్దార్‌ను ఫోన్‌లో ఆదేశించడాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపారు. అదే విధంగా గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. దీంతోపాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఆమె వెంట సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్, ఐద్వా జిల్లా కార్యదర్శి సబ్బని లత, సీపీఐ(ఎం) డివిజన్ కార్యదర్శి ఏశాల గంగాధర్, ఫారూఖ్ మన్సూర్, గంగామణి, జరీనా యాస్మిన్ రాజు ఉన్నారు.

# ధర కోసం ఎన్నాళ్లీ ఎదురుచూపులు..?



ఆదిలాబాద్ : ఆదిలాబాద్ జిల్లా బేల మండలం శంషాబాద్ గ్రామానికి చెందిన శుభంఖోడే అనే రైతు 8 ఎకరాల్లో పత్తి సాగుచేశారు. 80క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకు అవసరాల కోసం 20క్వింటాళ్లు మాత్రమే విక్రయించారు. మిగతా 60క్వింటాళ్ల పత్తిని ఇంట్లోనే నిల్వ చేశారు. ధర పెరుగుతుందనే ఆశతో ఎదురుచూస్తున్నారు. కానీ మొదట్లో ఉన్న ధర కూడా రానురానూ మరింత దిగజారుతుండటంతో ఆందోళన చెందుతు న్నారు. జైనథ్ మండల కేంద్రానికి చెందిన ఆశన్న నాలుగెకరాల్లో పత్తి సాగుచేశారు. 40క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఇప్పటి వరకు క్వింటాల్ పత్తి కూడా మార్కెట్‌కు తీసుకెళ్లలేదు. ధర పెరుగుతుందనే ఆశతో పత్తి మొత్తాన్ని ఇంట్లోనే నిల్వ ఉంచారు. ఇలాంటి రైతులు రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఉన్నారు. ధర పెరుగుతుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ, ధర పెరగకపోగా.. మరింత తగ్గుతుండటంపై ఆందోళన చెందుతు న్నారు.రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతుల అవస్థలు తీరడం లేదు. మార్కెట్‌లో ధర పెరగకపోవడంతో పండించిన పత్తి పంటను ఇంట్లోనే నిల్వ చేసుకుం టున్నారు. పంట కాలం పూర్తయినా ఇంకా విక్రయించే పరిస్థితి లేదు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి. మార్కెట్ ప్రారంభంలో క్వింటాల్‌కు రూ.8300వరకు పలికిన ధర తాజాగా క్వింటాల్‌కు రూ.7300కి పడిపోయింది. దీంతో పత్తిని విక్రయించేందుకు రైతులు ముందుకు రావడం లేదు. మరోపక్క వాణిజ్య కొనుగోళ్లు చేపడతామని చెప్పిన కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పూర్తిగా చేతులెత్తేసింది. కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ కేంద్ర ప్రభుత్వం పత్తి సేకరణకు నిదులు తగ్గించింది. ప్రయివేటు వ్యాపారులతో సమానంగా ధర నిర్ణయిస్తూ రైతులకు ఏ మాత్రం ఉపయోగపడటం లేదు. ఈ ఏడాది కనీసం కిలో పత్తి కూడా సదరు సంస్థ కొనుగోలు చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మరోపక్క కిందటేడాది పత్తి మొత్తం విక్రయించిన తర్వాత క్వింటాల్‌కు రూ.10,300వరకు ధర ఉండటంతో రైతులు అదే ఆశతో ఉన్నారు. ఈ ఏడాది కూడా సీజన్ చివరలో పత్తి ధర రూ.10వేల వరకు పెరుగుతుందనే నమ్మకంతో ఉన్నారు. నెలల తరబడి క్వింటాళ్ల కొద్దీ పత్తిని ఇంట్లోనే నిల్వ చేసుకున్నారు. కానీ అధికారవర్గాలు మాత్రం ధర పెరిగే అవకాశం లేదని చెబుతున్నారు.


# నియంత్రికలు కాలుతున్నాయ్!



కొత్తకోట:వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్తు సరఫరా కారణంగా ఏటా విద్యుత్తు వినియోగం పెరుగుతోంది. యాసంగి వచ్చిందంటే ఇటు కరెం టు సమస్యలతో రైతులు కంటతడి పెడుతున్నారు. వోల్టేజీ, సరఫరాలో తేడాలు, సామర్థ్యానికి మించి మోటార్ల వినియోగం వంటి సమస్యలతో నియంత్రికలు కాలిపోతున్నాయి. మరోవైపు నియంత్రికలకు సరైన ఎర్తింగ్ లేక పోవడం, లూజ్‌లైన్లు వంటి కారణాలతో ఇవి తరచూ మరమ్మతులకు గురవుతున్నాయి. సరఫరాలో ఇబ్బందులు కలగడంతో ఆభారం నియంత్రికలపై పడుతోంది. జిల్లా వ్యాప్తంగా 56,738 వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. యాసంగిలో సాగు ఎక్కువగా బోరు బావులపైనే ఆధార పడి ఉండడంతో వినియోగం పెరిగి నియం త్రికలపై అదనపు భారం పడడంతో అవి తరచూ కాలి పోతున్నా యి. వాటిని తీసుకురావడం, కొత్తవి తీసుకెళ్లడం, రైతులకు భారంగా మారింది. మరమ్మతులకు గురైన వాటిని పొలాల నుంచి తరలించే బాధ్యతను విద్యుత్తు శాఖనే చేపట్టాలని విద్యుత్తు నియంత్రణ మండలి ఆదేశాలు జారీ చేసింది. దీనికోసం ప్రత్యేకంగా వాహనాలు ఏర్పాటు చేశారు. అధికారులు పట్టించుకోవడం లేదు. నియంత్రిక పరిధిలోని రైతులే చందాలు వేసుకొని రవాణా, ఇతర ఖర్చులు భరిస్తూ మరమ్మతులు చేయించు కుంటున్నారు. దీని వల్ల సుమారు రూ.2 వేలకు పైగా ఖర్చు అవుతోందని చెబుతున్నారు. నియంత్రిక మరమ్మతు చేస్తే విద్యుత్తు శాఖకు రూ.10 వేలు ఖర్చు అవుతుంది. ఒక నియంత్రిక మరమ్మతు చేస్తే తిరిగి 6 నెలల వరకు మరమ్మతుకు రాదని చెబుతున్నప్పటికీ తరచూ అవి కాలి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేసున్నారు. జిల్లా వ్యాప్తంగా 100 కేవీ, 63 కేవీ, 25 కేవీ నియంత్రికలు మొత్తం 18 వేలు ఉండగా వాటి మరమ్మతులకు కేవలం రెండు కేంద్రాలు మాత్రమే పని చేస్తున్నాయి. గత జనవరి, ఫిబ్ర వరిలో నెలకు వందకు పైగా నియంత్రికలు కాలి పోయాయి. జనవరి తరువాత విద్యుత్తు వినియోగం పెరగడం వల్ల ఇదే నెలల్లో నియంత్రికలు మరమ్మతులకు వెళ్తుంటాయి. వీటిని బాగు చేసేందుకు వనపర్తి, పట్టణంతో పాటు కొత్తకోటలో ఉప కేంద్రం ఉంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న మోటార్లన్నీ ఈకేంద్రాల్లోనే మరమ్మతులు చేయించుకోవాల్సి ఉంటుంది. వినియోగం పెరిగి నియంత్రికలు మరమ్మతుకు వస్తున్నాయ్తి. ఈ ఏడాది వాటి సంఖ్య నెలకు 80కి మించి ఉండడం లేదు. రైతులకు ఇబ్బంది కలగకుండా 2 శాతం నియంత్రికల్ని అందుబాటులో ఉంచుతు న్నాం. నియంత్రికలు కాలి పోకుండా వాటి సంఖ్యను పెంచాం. రైతుల వద్దకు వెళ్లి నియంత్రికలు తీసుకు వచ్చేందుకు సరైన వాహనాలు లేక పోవడం, జాప్యం జరగడం వంటి సమస్యల్ని అధిగమించేందుకు రైతుల్నే వాటిని మరమ్మతు కేంద్రాలకు తీసుకు రమ్మంటున్నాం. బ్యాంకు ఖాతా వివరాలు ఇస్తే రూ.700 ఖర్చు ఖాతాలో జమచేస్తాం. కాని రైతులు అలా చేయడం లేదు.

# ఏళ్లుగా నిర్మాణం.. ఎప్పటికో సంపూర్ణం

తాండూరు:తాండూరుకు వాయు కాలుష్యం నుంచి విముక్తి కల్పించేందుకు చేపడుతున్న బైపాస్ రోడ్డు (రెండు వరుసల) పనులు ఇంకా సాగుతూనే ఉన్నాయి. తాండూరులో నాపరాళ్లు, సుద్ద, లేటరైట్ గనులు, పాలీష్ యూనిట్లతో పాటు సిమెంటు కర్మాగారాలకు తాండూరు మీదుగానే నిత్యం వేల కొద్ది భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. దీంతో ప్రాణ వాయువు కాలుష్య కారకంగా మారి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. సమస్య పరిష్కారానికి ప్రభుత్వం పట్టణం వెలుపలి నుంచి బైపాస్ రోడ్డు నిర్మాణానికి నిర్ణయించింది. రెండు వరుసల రహదారి కోసం యాలాల మండలంలో 55.01 ఎకరాలు, తాండూరు మండలంలో 44.27 ఎకరాలతో కలిప 99.28 ఎకరాల భూమిని సేకరించారు. గౌతాపూరు నుంచి అంతారం వరకు కల్వర్టుల నిర్మాణం పూర్తి చేసి కంకర పరిచారు. అంతారం నుంచి రాజీవ్ స్వగృహ వరకు ఎత్తు పల్లాలను సవరించి మట్టిని పోశారు. రాజీవ్ స్వగృహ నుంచి ఓరైతుకు చెందిన మామిడి తోట వరకు తారు రోడ్డును వేశారు. మామిడి తోటను తొలగించి రోడ్డు వేసే పనులు జరగాల్సి ఉంది. సదరు రైతు పరిహారం తక్కువగా ఉందని పేర్కొంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో పనులు ఆగిపోయాయి. బైపాస్ రోడ్డు మార్గంలోని బామ్లానాయక్ తండా సమీపం రైల్వే ట్రాక్‌పై నుంచి హైలెవెల్ వంతెన నిర్మాణం జరగాల్సి ఉంది. గౌతాపూరు నుంచి అంతారం వరకు 9 కిలో మీటర్ల పొడవునా పరిచిన కంకరపై తారు వేయాల్సి ఉంది. అసంపూర్తిగా ఉన్న రెండు కల్వర్టులను పూర్తి



చేయాలి. అంతారం రోడ్డు దాటగానే పేల్చేసిన రాళ్లగుట్టను తొలగించాలి. మహబూబ్‌నగర్ వైపు నుంచి హైదరాబాద్ వైపునకు వెళ్లే లారీల రాకపోకలు సాగించడానికి అనుకూలంగా మట్టి రోడ్డును తారుగా మార్చాలి. అసంపూర్ణంగా ఉన్న కోకట్ వంతెనతో పాటు కల్వర్టులను పూర్తి చేయాలి. గౌతాపూరు నుంచి కేసీఆర్ నగర్ వరకు 9 కిలో మీటర్ల రోడ్డును తారుగా మార్చే పనులను త్వరలోనే చేపడతాం. గుత్తేదారు ప్రస్తుతం కోకట్ వైపు నుంచి రసూల్ పూర్ వరకు రోడ్డుపై కంకర పరచడానికి ముందు మట్టిని పోసే పనులు చేస్తున్నారు.

# ప్రైవేట్ వాహనాదారుల ఇష్టారాజ్యం

నార్నూర్,: గ్రామీణ యువత జీవనోపాధి కోసం ఎక్కువగా ప్రైవేట్ వాహ నాల డ్రైవర్లుగా మారి జీవనాన్ని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో పరిమితికి మించి ప్రయాణికులతో వాహనాలను నడపడంతో ప్రాణాలు గాలిలో దీపాల్లా మారుతున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపో వడంతో ప్రమాదాల బారిన పడుతున్నారన్న ఆరోపణలున్నాయి. వాహన పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఆటో, జీపు, టాటామ్యాజిక్, టాటాఏస్ తదితర వాహనాలను నడుపుతున్నారు. దీంతో ప్రమాదాలు జరిగినప్పుడు తీవ్ర నష్టం చవి చూడాల్సి వస్తున్నది. ఇక జీపులో సీటు కెపాసిటీ ఏడుగురు, చిన్న ఆటోలో నలుగురు, పెద్ద ఆటోలో ఏడుగురు, టాటా మ్యాజిక్‌లో ఏడుగురు ప్రయాణించాలన్న నిబంధన ఉంది. అందుకు విరుద్ధంగా 20మందికి తగ్గకుండా ప్రయాణికులను ఎక్కించుకొని నడుపుతున్నారు.



వ్యవసాయానికి వాడాల్సిన ట్రాక్టర్లను సైతం పంట పొలాల్లో పని చేసే దినసరి కూలీలను తరలించేందుకు వినియోగించడంతో ప్రమాదాలు జరిగిన సంఘటనలూ లేకపోలేదు.

# పంట ఉత్పత్తుల నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం

ఆదిలాబాద్ : రైతన్నలకు గోదాముల గోస తీరింది. రాష్ట్ర సర్కారు పం ట ఉత్పత్తులను నిల్వ చేసుకోవడానికి శాశ్వత పరిష్కారానికి అదనంగా గోదా ములను నిర్మించింది. ఆదిలాబాద్ జిల్లాలో 30 గిడ్డంగులు అందు బాటులో ఉండగా.. వాటిలో 24,460 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. ఐదేండ్ల కిత్రం రాష్ట్ర సర్కారు రూ.22.50 కోట్లతో 45 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల తొమ్మిది గిడ్డంగులను నిర్మించింది. నిర్మల్ జిల్లాలో 25,420 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు ఉండగా.. తాజాగా రూ.42 కోట్లతో 70 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తు న్నది. కాగా.. ఇంతకుముందు రైతన్నలు పంట ఉత్పత్తులను ఇండ్లు, ఆరుబయట నిల్వ చేసి ప్రకృతి వైపరీత్యాలతో నష్టపో యేవారు. ఫంక్షన్, కమ్యూనిటీ హాళ్లు, ప్రైవేట్ గోదాములకు అద్దె చెల్లించి నిల్వ చేసుకునే వారు. గోదాముల నిర్మాణాలతో ఈ బాధలకు చెక్ పడింది. ఇంకా.. పంటలకు మార్కెట్‌లో ధర లేనప్పుడు రైతుబంధు పథకం కింద అన్నదాతలు తమ పంట ఉత్పత్తులను నిల్వ చేసి 75 శాతం లేదా రూ.2 లక్షల వరకు రుణం తీసుకునే అవకాశాన్ని కూ డా సర్కారు కల్పించింది. ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా ప్రస్తుతం సీడబ్ల్యూసీ, ఎఫ్‌సీఐలకు చెందిన 30 గిడ్డంగులు అందుబాటులో ఉండగా.. వాటిలో 24,460 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల పంట ఉత్పత్తులను నిల్వ చేసుకోవచ్చు. ఐదేళ్ల క్రితం ప్రభుత్వం నా బార్డు నిధుల ద్వారా జిల్లావ్యాప్తంగా రూ.22.50 కోట్లతో 45 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల మరో తొమ్మిది గోదాములు నిర్మించింది. ఇచ్చోడ మార్కెట్ యార్డులో రూ.1.50 కోట్లతో 2,500, నార్నూర్‌లో రూ.3 కోట్లతో 5 వేలు, బేలలో రూ.3 కోట్లతో 5 వేలు.. బోథ్‌లో రూ.3 కోట్లతో 5 వేలు.. తలమడుగులో రూ.3 కోట్లతో 5 వేలు.. తాంసి మండలంలోని బండల నాగాపూర్‌లో రూ.3 కోట్లతో 5 వేలు.. ఇంద్రవెల్లి మండలం ధనోరాలో రూ.3 కోట్లతో 5 వేలు, గుడిహత్నూర్ మండలం కొల్హారిలో రూ.3 కోట్లతో 5 వేలు.. ఉ ట్నూర్‌లో రూ.3 కోట్లతో 5 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలు చేపట్టింది. పూర్తయ్యాయి. కాగా.. రైతుబంధు పథకంలో భాగంగా నిల్వ చేసిన పంట ఉత్పత్తుల ద్వారా75 శాతం రుణం తీసుకునే అవకాశం ఉందని ఆదిలాబాద్ జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీనివాస్ తెలిపారు. నిర్మల్ జిల్లావ్యాప్తంగా పంట ఉ త్పత్తులను నిల్వ చేసుకోవడానికి 25,420 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములు మాత్రమే ఇప్పటివరకు అందుబాటులో ఉన్నాయి. రాష్ట్ర అవతరణ అనంతరం దాదాపు రూ.42 కోట్లతో 70 వేల మెట్రిక్



టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మిస్తున్నది.
మొట్ట మొదట లక్ష్మణచాంద మండలంలోని బోరిగాం గ్రామ సమీపంలో రూ.30 కోట్ల 20వేల మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములను నిర్మిస్తున్నారు. ఇందుకోసం ప్రభుత్వం పదెకరాల స్థలాన్ని కేటాయించగా.. పనులు శర వేగంగా సాగుతున్నాయి. వీటిని నాలుగు యూనిట్లుగా నిర్మిస్తున్నారు.

# పనులు చేసే నాయకులకే ప్రజల మద్దతు

మంచిర్యాలటౌన్, : ప్రజల అవసరాలను తెలుసుకుని పనులు చేసే నాయకులకే జనం మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు అన్నారు.మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని ఐదోవార్డు మజీద్‌వాడలో కౌన్సిలర్ సుదమళ్ల హరికృష్ణతో కలిసి పర్యటించారు. ఇంటింటికీ తిరుగుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు రాష్ట్రంలోనే అమలవుతున్నాయని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనా విధానమే కారణమని తెలిపారు. సీఎం కేసీఆర్ ఆలోచనల్లో నుంచి పుట్టుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశంలోనే అద్భుతంగా నిలుస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా ఆసరా పింఛన్లు, కల్యాణలక్ష్మి, రైతుబంధు, కంటివెలుగు, కేసీఆర్ కిట్, ఉచిత విద్యుత్, నిరంతర విద్యుత్, కేజీ టూ పీజీ ఉచిత విద్య, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, తదితర కార్యక్రమాలు ఉన్నాయని తెలిపారు. మంచిర్యాల మున్సిపాలిటీలో అన్ని వార్డులకూ సమ ప్రాధాన్యమిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని, తమ పార్టీ కౌన్సిలర్లు నిత్యం బద్నాం చేసే పనిలో నిమగ్నమయ్యారని, వారికి ఏది చేసినా నచ్చడం లేదని, వారికి అభివృద్ధి చేయడం ఇష్టం లేనట్లున్నదని ఎద్దేవా చేశారు. అలాంటి నాయకులకు ప్రజలు తగిన సమయంలో బుద్ధి చెప్పాలని కోరారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com